## విలేఖరులు కావలెను

పత్రికా రంగం లో సరికొత్త సంచలనం..
మా జన సముద్రం..
ప్రతి అక్షరం జనం కోసం మా నినాదం..
అనుక్షణం ప్రజా ప్రయోజనమే మరియు సంక్షేమమే లక్ష్యంగా ముందుకు సాగనున్న మా పత్రిక లో పనిచేయుటకు ఆంధ్రప్రదేశ్ మరియు తెలంగాణ జిల్లాలు,మండలాల వారీగా విలేఖరులు కావలెను..సామాజిక స్పృహ,వార్తల సేకరణ పట్ల మక్కువ.. నిజాయితీ ఇవే మా విలేఖరులకు ఉండవలసిన ముఖ్య అర్హతలు..!
సంప్రదించండి.. 9494184136



RNI NO:APTEL16151

# జనసముద్రం న్యూస్

నిరంతర వార్తా ప్రవాహం

ప్రతి అక్షరం జనం కోసం

Save Farmers

JANASAMUDRAM.COM

సంపుటి:04 | సంచిక:208 | సోమవారం ఫిబ్రవరి 23, 2026 | ఎడిటర్: వేణు గోపాల్ రెడ్డి | పేజీలు:08 | వెల.రూ. 2.00


## గ్రామీణ డాక్ సేవక్‌లు అద్భుతాలు చేయగలరు: సీఎం చంద్రబాబు



గుంటూరు: వికసిత్ భారత్ సాధనలో గ్రామీణ డాక్ సేవక్‌లు ముందుండాలని సీఎం చంద్రబాబు అన్నారు. ఏ పని కావాలన్నా వాట్సప్ గవర్నెన్స్ ద్వారా అందిస్తున్నామని, పార్శిల్ పంపిణీలో గ్రామీణ డాక్ సేవక్‌లను వినియోగించుకుంటామని అన్నారు. సరైన దారి చూపిస్తే వారు అద్భుతాలు చేస్తారన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సంయుక్త ఆధ్వర్యంలో గుంటూరులోని సత్యసాయి ఆధ్యాత్మిక సిటీలో 'గ్రామీణ డాక్ సేవక్' సమ్మేళనం నిర్వహించారు. ఉత్తమ గ్రామీణ డాక్ సేవక్‌లకు అవార్డులు ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో సీఎం చంద్రబాబు, కేంద్ర మంత్రులు పెమ్మసాని చంద్రశేఖర్, జోతిరాదిత్య సింధియా పాల్గొన్నారు. ఈ సందర్భంగా చంద్రబాబు మాట్లాడుతూ.. కేంద్రం, రాష్ట్రం చేసే మంచి పనులను ప్రజల్లోకి తీసుకెళ్లాలని కోరారు. సూపర్ సిక్స్ పథకాల అమల్లో గ్రామీణ డాక్ సేవక్‌ల సేవలను కొనియాడారు.

**తపాలాశాఖకు ఎయిరిండియా పరిస్థితి రాకూడదు: పెమ్మసాని**

పోస్టల్ శాఖలో ఏపీని అగ్రస్థానంలో నిలిపినట్లు కేంద్ర మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ తెలిపారు. తపాలా వ్యవస్థ మూలాలు మన మట్టిలోనే ఉన్నాయన్నారు. బ్రిటిషర్లు రాకముందే మనకు వివిధ రూపాల్లో తపాలా వ్యవస్థ ఉందని చెప్పారు. " ఆధునిక సాంకేతికత ద్వారా తపాలా సేవలు తగ్గిపోయాయి.

2లో

- **అద్భుతాలు చేయగలరు: సరైన దిశానిర్దేశం చేస్తే గ్రామీణ డాక్ సేవక్‌లు అద్భుతాలు సృష్టిస్తారని సీఎం కొనియాడారు.**
- **వాట్సప్ గవర్నెన్స్: రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న 'వాట్సప్ గవర్నెన్స్'లో భాగంగా పార్శిల్ పంపిణీకి GDSల సేవలను వినియోగించుకుంటామని తెలిపారు.**
- **పథకాల అమలు: 'సూపర్ సిక్స్' పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లడంలో వీరి పాత్ర కీలకమన్నారు.**




# నాలుగేళ్లుగా యుద్ధం..

## 4.5 లక్షలమందిపైగా సైనికులు మృతి!

రష్యా- ఉక్రెయిన్ యుద్ధం ఎంతకూ తెగడం లేదు. అమెరికా మధ్యవర్తిత్వంలో కొంతకాలంగా చర్చలు కొనసాగుతున్నప్పటికీ.. ఇరుపక్షాలూ పరస్పరం ప్రత్యేకమైన డిమాండ్లను వీడకపోవడంతో పురోగతి లభించడం లేదు. డాన్‌బాస్‌ను తమకే వదిలేయాలని మాస్కో ఒత్తిడి తెస్తోంది. ఈ షరతును ఎప్పటికీ అంగీకరించబోమని కీవ్ స్పష్టం చేస్తోంది. యుద్ధం మొదలై ఈ నెల 24కు నాలుగేళ్లు పూర్తవుతున్న వేళ కొన్ని కీలక అంశాలను గమనిస్తే..

రెండో ప్రపంచ యుద్ధ సమయంలో నాజీ జర్మనీని ఓడించేందుకు నాటి సోవియట్ యూనియన్ 'గ్రేట్ పేట్రియాటిక్ వార్'లో భాగంగా 1,418 రోజులు పోరాడింది. ఇప్పుడు రష్యా దండయాత్ర ప్రారంభమై.. ఈ ఏడాది జనవరిలోనే 1,418 రోజులు దాటేసింది. మొదట్లో కీవ్‌ను స్వాధీనం చేసుకుని అనుకూల సర్కారును నియమించేందుకు మాస్కో చేసిన ప్రయత్నాలు విఫలమయ్యాయి. నాలుగేళ్లవుతున్నా ఇప్పటికీ ఫలితం ఎటూ తేలడం లేదు.

**అఫ్గాన్‌పై పాక్ వైమానిక దాడులు.. పలువురి మృతి**



2014లో ఆక్రమించిన క్రిమియా సహా 20 శాతం ఉక్రెయిన్ భూభాగం ప్రస్తుతం రష్యా నియంత్రణలో ఉంది. ప్రత్యర్థి భూభాగంలో చొచ్చుకెళ్లే విషయంలో మాస్కోకు తీవ్ర ప్రతిఘటన ఎదురవుతోంది. గత రెండేళ్లలో దొనెట్స్క్ ప్రాంతంలోకి దాదాపు 50 కి.మీ మాత్రమే వెళ్లగలిగింది. పోక్రోవ్స్క్ నగరాన్ని స్వాధీనం చేసుకునేందుకు గత రెండేళ్లుగా రోజుకు సగటున 70 మీటర్ల చొప్పున ముందుకు సాగుతోంది. రష్యా పురోగతి నత్తనడకలా ఉందని నాటో చీఫ్ మార్క్ రుత్తే ఇటీవల వ్యాఖ్యానించారు.

ఈ యుద్ధంలో ఇప్పటివరకు ఇరువైపులా మృతి చెందిన, గాయపడిన, కనిపించకుండా పోయిన సైనికుల సంఖ్య సుమారు 20 లక్షలుగా ఉంటుందని అంచనా. అమెరికాకు చెందిన 'సెంటర్ ఫర్ స్ట్రాటెజిక్ అండ్ ఇంటర్నేషనల్ స్టడీస్' మాత్రం ఈ సంఖ్య 18 లక్షలుగా ఉందని పేర్కొంది. రష్యా సైనికులు 3.25 లక్షల మంది, ఉక్రెయిన్ సైనికులు 1.40 లక్షల మంది మృతి చెందినట్లు తెలిపింది.

2లో

## జగన్.. ఇప్పటికైనా తప్పులు ఒప్పుకొని క్షమాపణ కోరండి: మంత్రి మండిపల్లి



చిత్తూరు: చిత్తూరు పర్యటనలో ఏపీ మంత్రి మండిపల్లి రాం ప్రసాద్‌రెడ్డి తీవ్ర వ్యాఖ్యలు చేశారు. దేవుడితోనే వైకాపా నీచ రాజకీయాలు చేసిందని మండిపడ్డారు. దేవుడిపై భక్తి, హిందువుల మనోభావాలపై జగన్‌కు గౌరవం లేదని ఆక్షేపించారు. " చెప్పులు వేసుకొని వేంకటేశ్వరస్వామి ఫొటోలతో నిరసన తెలిపారు. తితిదే సంప్రదాయాలు, హిందూ విశ్వాసాలపై జగన్‌కు చిన్న చూపు. పవిత్రమైన లడ్డూ ప్రసాదాన్ని కల్తీ చేసిన ఘనత వైకాపాదే. పరకామణి కేసులో నిందితుడితో జగన్ రాజీపడ్డారు. తిరుమలలో వీఐపీ బ్రేక్ దర్శనాలు, సేవా టికెట్లు అమ్ముకున్నారు. శ్రీవారి తలనీలాల అక్రమ రవాణాకు పాల్పడిన ఘనత వైకాపా నేతలది. వైకాపా హయాంలో 300కుపైగా దేవాలయాలపై దాడులు జరిగాయి. శ్రీవారిని అవమానించిన వ్యక్తిని తితిదే ఛైర్మన్‌గా నియమించారు. దర్శనాలు, వసతి, ప్రసాదాల ధర పెంచి భక్తులపై భారం మోపారు. దేవుడితో ఆటలు ఆడినందుకే వైకాపా 11 సీట్లకు పరిమితమైంది. జగన్.. ఇప్పటికైనా చేసిన తప్పులు ఒప్పుకొని దేవుడికి క్షమాపణ కోరాలి"అని మండిపల్లి డిమాండ్ చేశారు.

## మావోయిస్టు పార్టీకి భారీ ఎదురుదెబ్బ.. అగ్రనేత దేవ్‌జీ లొంగుబాటు!



హైదరాబాద్: మావోయిస్టు పార్టీకి భారీ ఎదురుదెబ్బ తగిలింది. అగ్రనేతలు తిప్పిరి తిరుపతి అలియాస్ దేవ్‌జీ, మల్లా రాజిరెడ్డి అలియాస్ సంగ్రామ్, నర్సింహారెడ్డి అలియాస్ గంగన్నతోపాటు సుమారు 20 మంది మావోయిస్టులు లొంగిపోయినట్లు సమాచారం. ఆసిఫాబాద్ అడవుల్లో పోలీసుల ఎదుట వారు లొంగిపోయినట్లు తెలుస్తోంది. దీనికి సంబంధించిన వివరాలను పోలీసులు అధికారికంగా వెల్లడించాల్సి ఉంది.

దేవ్‌జీ ప్రస్తుతం మావోయిస్టు పార్టీ కేంద్ర కమిటీ కార్యదర్శిగా ఉన్నారు. నంబాల కేశవరావు ఎన్‌కౌంటర్ తర్వాత మావోయిస్టు పార్టీకి ఆయన నాయకత్వం వహిస్తున్నారు.

## ప్రశ్నిస్తే దాడులు చేయడమా?: కేంద్రమంత్రి బండి సంజయ్



2లో

## శ్రీవారి ప్రతిష్ఠను దెబ్బతీసేందుకు జగన్ కుట్ర: నిమ్మల



2లో

## హిందువుల మనోభావాలంటే వైకాపా వారికి లెక్కేలేదు: పల్లా శ్రీనివాసరావు



2లో

విశాఖపట్నం: వైకాపా అధ్యక్షుడు జగన్, ఆ పార్టీ నేతలకు దేవుడంటే భయం, భక్తి లేవని తెదేపా రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు విమర్శించారు. హిందువుల మనోభావాలంటే వారికి లెక్కేలేదన్నారు. విశాఖలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు.

## ఐపీఎస్ అధికారి సునీల్ కుమార్ సస్పెన్షన్ పొడిగింపు



2లో

అమరావతి: ఐపీఎస్ అధికారి పీవీ సునీల్ కుమార్ సస్పెన్షన్‌ను పొడిగిస్తూ ఏపీ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఆల్ ఇండియా సర్వీసెస్ రూల్స్, 1969లోని రూల్ 3 (3) ప్రకారం ఈ నిర్ణయం తీసుకుంది. క్రిమినల్ కేసు పూర్తి లేదా పదవీ విరమణలో ఏది ముందైతే అప్పటి వరకు సస్పెన్షన్ కొనసాగనుంది.

## పేదల ఇళ్లు కూల్చి బడా బాబులకు భూములు కట్టబెట్టే కుట్ర:

- **రియల్ ఎస్టేట్ మాఫియా: మూసీ సుందరీకరణ పేరుతో సీఎం రేవంత్ రెడ్డి కేవలం భూముల కబ్జాలు, రియల్ ఎస్టేట్ దోపిడీ చేస్తున్నారని హరీశ్‌రావు ఆరోపించారు.**
- **పేదల ఇళ్ల కూల్చివేత: బడా బాబులకు భూములు కట్టబెట్టడం కోసమే పేదల ఇళ్లపై బుల్డోజర్లు నడిపిస్తున్నారని మండిపడ్డారు.**



హైదరాబాద్: మూసీ సుందరణ పేరిట సీఎం రేవంత్‌రెడ్డి రియల్ ఎస్టేట్ దోపిడీ చేస్తున్నారని బీఆర్ఎస్ ఎమ్మెల్యే, మాజీ మంత్రి హరీశ్‌రావు ఆరోపించారు. సీఎం వేసే ప్రతి అడుగు వెనుకా భూముల కబ్జాలు, రియల్ ఎస్టేట్ వ్యాపారమే ఉందన్నారు.

2లో

## భూమనా నీకిది తగునా.. మిమ్మల్ని శ్రీవారు వదిలిపెట్టరు: శాప్ ఛైర్మన్ రవినాయుడు



విజయవాడ: తితిదే మాజీ ఛైర్మన్ భూమన కరుణాకర్‌రెడ్డిని వేంకటేశ్వర స్వామి వదిలిపెట్టబోరని శాప్ ఛైర్మన్ రవినాయుడు అన్నారు. భూమన తన స్వార్థ రాజకీయాల కోసం స్వామివారిని పణంగా పెడుతున్నారని మండిపడ్డారు. స్వామి వారితో పెట్టుకుంటే పుట్టగతులు ఉండవని హెచ్చరించారు. 365 రోజులూ స్వామి వారిపైనే ప్రెస్‌మీట్లు పెట్టడం భూమనకు తగునాఅని ప్రశ్నించారు. స్వామివారిని అడ్డం పెట్టుకొని రూ.కోట్లు దండుకున్నారని ఆరోపించారు. గుడిని, హుండీని, ప్రసాదాలను, చివరికి స్వామివారికి సమర్పించిన తలనీలాలను కూడా దోచేశారని దుయ్యబట్టారు.

# శంభుస్వామి జాతరలో చలివేంద్రం ఏర్పాటు




**చొప్పదండి(జనసముద్రం న్యూస్):**
చొప్పదండి పట్టణ కేంద్రంలో శంభుస్వామి జాతర జరిగింది. శ్రీశ్రీ శివకేశవ, శంభుస్వామి జాతర మహోత్సవంలో భక్తులకు ప్రజలకు ఎలాంట ఇబ్బందులకు గురవకుండా చొప్పదండి శాసన సభ్యులు కరీంనగర్ జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు మేడిపల్లి సత్యం గారి ఆదేశాల మేరకు ఉచిత చలి వేంద్రంను ఏర్పాటు చేసిన చొప్పదండి మున్సిపాలిటీ 5వ వార్డ్ కౌన్సిలర్ వడ్లూరి అనుష శ్యామ్ సుందర్ మరియు మార్కెట్ కమిటీ చైర్మన్ కొత్తూరి మహేష్.

# తేనేటి విందులో పాల్గొన్న టీడీపీ నాయకులు యనమల మదన్





**లక్కిరెడ్డిపల్లి జనసముద్రం న్యూస్ ఫిబ్రవరి 22**
అనంతపురం గ్రామం గంగమ్మ జాతర వాస్తవ్యులైన రాజంపేట పార్లమెంట్ టిడిపి అధికార ప్రతినిధి రమ్య రాయల్ మరియు ఐ టి డి పి మండల అధ్యక్షుడు రౌతు శివశంకర్ ఆహ్వానం మేరకు అలాగే బి ఎర్రగుడి గ్రామం పుట్టక వాండ్లపల్లి వాస్తవ్యులు వెంకటేష్ ఆహ్వానం మేరకు ముందు కార్యక్రమంలో చంద్రశేఖర్ రెడ్డి కలసి పాల్గొన్న లక్కిరెడ్డి పల్లె టిడిపి అధ్యక్షుడు యనమల మదన్మోహన్ వారితో పాటు మండల తెలుగు మహిళ అధ్యక్షురాలు ఆదిమూలం పూజ, టిడిపి నాయకులు ఎర్రగుడి గ్రామ, ప్రజలు తదితరులు పాల్గొన్నారులి

# ఈ-వే బిల్లుతో బంగారు వ్యాపారస్తులకు భద్రతా సమస్యలు

- ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డికి అసోసియేషన్ వినతి
- అధిక విలువైన సరుకు వివరాల వెల్లడితో ప్రమాదం
- దోపిడీలు జరిగే అవకాశం ఉందని ఆందోళన
- చిన్న, అసంఘటిత కార్మికులకు సాంకేతిక ఇబ్బందులు
- రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లాలని విజ్ఞప్తి



రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టాలని చూస్తున్న ఈ-వే బిల్లు వల్ల బంగారు వ్యాపారస్తులకు తీవ్ర ఇబ్బందులు తలెత్తుతాయని నెల్లూరు బులియన్ మర్చంట్ అసోసియేషన్ ప్రతినిధులు నెల్లూరు పార్లమెంటు సభ్యుడు వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి దృష్టికి తీసుకువచ్చారు. ఆదివారం నెల్లూరులోని విపిఆర్ నివాసంలో ఎంపీని కలిసి ఈ అంశంపై వినతి పత్రం అందజేశారు. ఈ-వే బిల్లు ప్రవేశపెడితే ఎదురయ్యే పలు ఆచరణాత్మక సమస్యలను వారు వివరించారు. అధిక విలువైన సరుకుల తరలింపులో భద్రతా సమస్యలు తలెత్తుతాయని, ముఖ్యంగా మారుమూల ప్రాంతాలలో పోర్టల్‌లో సున్నితమైన సరుకు వివరాలను బహిర్గతం చేయడం వల్ల దోపిడీలు జరిగే వీలుందని ఆందోళన వ్యక్తం చేశారు. ఇది ప్రాణాలకు, వాణిజ్యానికి ప్రమాదం కలిగిస్తుందని తెలిపారు.
ఈ రంగం ఎక్కువగా చిన్న, అసంఘటిత, చదువురాని కార్మికులపై ఆధారపడి ఉంటుందని, వారు ఇ-వే బిల్లులను రూపొందించడంలో ఇబ్బందులు ఎదుర్కొంటారని వివరించారు. రోడ్డు, రైలు, స్థానిక రవాణా వంటి బహుళ మార్గాల ద్వారా వస్తువుల రవాణా జరుగుతున్న నేపథ్యంలో, సాంకేతిక మౌలిక సదుపాయాలు లేని సాంప్రదాయ క్యారియర్‌లకు నిజ-సమయ నవీకరణ అసాధ్యమని పేర్కొన్నారు. ఈ అంశాలను పరిగణనలోకి తీసుకుని ఈ-వే బిల్లు అమలు ప్రతిపాదనను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లాలని కోరారు. ఎంపీని కలిసిన వారిలో అసోసియేషన్ అధ్యక్షులు శాంతి లాల్ జైన్, కార్యదర్శి శ్రీనివాసులు, వైస్

# హిందువుల మనోభావాలంటే వైకాపా వారికి లెక్కేలేదు: పల్లా శ్రీనివాసరావు

మొదటిపేజీ తరువాయి
దేవదేవుడిని కూడా రాజకీయాలకు వాడుకునే స్థాయికి దిగజారారని ఆగ్రహం వ్యక్తం చేశారు. "జగన్ మార్గదర్శకత్వంలో శ్రీవారి ఫొటోలతో రాజకీయం చేసే నీచానికి దిగజారారు. దేవుడి ప్రసాదాన్ని జంతు కొవ్వు, ప్రమాదకర రసాయనాలతో కల్తీ చేశారు. శ్రీవారి పరకామణి కేసు నిందితుడు రవికుమార్‌తో రాజీ చేసుకున్నారు. తితిదే నిధులను దారిమళ్లించారు. తిరుపతి నగరపాలక సంస్థ పేరిట రూ.కోట్లు దోచేశారు" అని పల్లా శ్రీనివాసరావు మండిపడ్డారు.

# ఏఐ సమిట్‌లోనూ కాంగ్రెస్ మురికి రాజకీయాలు: ప్రధాని మోదీ



మేరఠ్: దిల్లీలో నిర్వహించిన ఏఐ సమిట్‌లో శుక్రవారం యూత్ కాంగ్రెస్ కార్యకర్తలు అర్ధనగ్నంగా నిరసన చేపట్టడాన్ని ప్రధాని మోదీ తీవ్రంగా ఖండించారు. గ్లోబల్ ఈవెంట్ ఏఐ సమిట్ ను కాంగ్రెస్ తన మురికి రాజకీయాలకు వేదికగా మార్చుకుందని ప్రధాని నరేంద్ర మోదీ విమర్శించారు. యూపీలోని మేరఠ్‌లో నిర్వహించిన బహిరంగ సభలో ఆయన మాట్లాడారు. ఏఐ సమిట్‌లో విదేశీ అతిథులు కూర్చున్న వేదిక వద్దకు కాంగ్రెస్ నాయకులు అర్ధనగ్నంగా వచ్చి గందరగోళం సృష్టించారని తెలిపారు. తమ చర్యలతో కాంగ్రెస్ నేతలు ఇప్పటికే ప్రజల దృష్టిలో దిగజారారని.. ఇంకా ఇటువంటి పనులు చేయాల్సిన అవసరం ఏముందని ప్రశ్నించారు. దేశాన్ని అప్రతిష్ఠపాలు చేసే పనిలో కాంగ్రెస్ తీరిక లేకుండా ఉందని విమర్శించారు. రాజకీయాలకు అతీతంగా జాతీయ ప్రయోజనాల కోసం చేపడుతున్న కార్యక్రమంలో కాంగ్రెస్ కార్యకర్తలు ఈవిధంగా ప్రవర్తించడం సిగ్గుచేటని ప్రధాని విమర్శించారు. రాజకీయ విభేదాల కంటే వారు వ్యక్తిగత శత్రుత్వంపైనే దృష్టి పెడుతున్నారన్నారు. గతంలో తనను, తన తల్లిని అవమానించారని..ఇప్పుడు ప్రపంచ నేతల ఎదుట దేశాన్ని అవమానించారని ఆగ్రహం వ్యక్తం చేశారు. దేశాభివృద్ధికి ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తుంటే.. కాంగ్రెస్ నేతలు మాత్రం దేశపరువు తీయడానికి చూస్తున్నారని దుయ్యబట్టారు.
అత్యంత వేగవంతమైన మెట్రోను ప్రారంభించిన మోదీ
అసలేం జరిగింది..?
ఏఐ ఇంపాక్ట్ సమిట్‌ను లక్ష్యంగా చేసుకొని కాంగ్రెస్ యువజన విభాగమైన 'భారత యువజన కాంగ్రెస్ (ఐవైసీ)' కార్యకర్తలు నాటకీయ రీతిలో నిరసన ప్రదర్శనలు చేపట్టారు. ఎగ్జిబిషన్ హాలు నంబరు-5లోకి ప్రవేశించిన దాదాపు 15 మంది కార్యకర్తలు.. చొక్కాలు విప్పి ఆందోళన చేపట్టారు. ప్రధాని మోదీకి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. కేంద్రానికి, భారత్-అమెరికా వాణిజ్య ఒప్పందానికి వ్యతిరేకంగా నినాదాలు రాసి ఉన్న టీ-షర్ట్‌లు వారి చేతుల్లో కనిపించాయి. వారి చర్యల వల్ల కొంత సమయం పాటు సమావేశానికి అంతరాయం కలిగింది. అనంతరం భద్రతా సిబ్బంది వారిని కస్టడీలోకి తీసుకున్నారు.

# జమ్మూకశ్మీర్‌లో ఎన్‌కౌంటర్.. ముగ్గురు ఉగ్రవాదుల హతం



జమ్మూకశ్మీర్‌లోని కిష్త్వాడ్‌లో జరిగిన ఓ ఎన్‌కౌంటర్‌లో ముగ్గురు పాకిస్థానీ ఉగ్రవాదులు హతమయ్యారు. వారికి జైషే మహమ్మద్‌తో సంబంధం ఉన్నట్లు అధికారులు వెల్లడించారు. ముగ్గురి మృతదేహాలు గుర్తుపట్టలేనంతగా కాలిపోయాయని చెప్పారు. భద్రతా ఏజెన్సీల ప్రాథమిక అంచనాల ప్రకారం మృతుల్లో ఒకరిని జైషే మహమ్మద్ కమాండర్ సైఫుల్లాగా భావిస్తున్నట్లు తెలిపారు. ఉగ్రవాదులు నక్కి ఉన్నారనే నిఘావర్గాల సమాచారం ఆధారంగా భద్రతాబలగాలు కిష్త్వాడ్‌లో ఆపరేషన్ ప్రారంభించాయి. ఈ క్రమంలోనే చత్రూ బెల్ట్‌లోని పాసెర్‌కుట్ ప్రాంతంలోని ఓ గుడిసెలో ఉగ్రవాదుల ఆచూకీని గుర్తించాయి. దీంతో ఇరువర్గాల మధ్య ఎదురుకాల్పులు చోటుచేసుకున్నాయి. ముగ్గురు ఉగ్రవాదులను భద్రతాబలగాలు మట్టుబెట్టాయి. గుడిసెలో మంటలు చెలరేగడంతో మృతదేహాలు కాలిపోయాయి. ఘటనాస్థలం నుంచి రెండు ఏకే-47 రైఫిల్స్, ఇతర పేలుడు పదార్థాలను బలగాలు స్వాధీనం చేసుకున్నాయి.
కరడుగట్టిన ఉగ్రవాది సైఫుల్లా దాదాపు ఐదేళ్ల క్రితం జమ్మూకశ్మీర్‌లోకి చొరబడినట్లు సమాచారం. అప్పటినుంచి స్థానికంగా యాక్టివ్‌గా ఉన్నాడు. 2024 జులైలో నలుగురు సైనికుల మృతికి కారణమైన దాడి సహా అనేక ఘటనలకు సూత్రధారి అనే ఆరోపణలు ఉన్నాయి. గతంలో అనేక ఎన్‌కౌంటర్‌ల నుంచి తప్పించుకున్నాడు. తాజా ఎన్‌కౌంటర్‌తో కలిపి ఈ ఏడాదిలో ఇప్పటివరకు ఏడుగురు జైషే మహమ్మద్ ఉగ్రవాదులు హతమయ్యారు.

# మహిళకు పార్శిల్.. అందులో పుర్రె, ఎముకలు



చెన్నై (ప్యారిస్): పార్శిల్‌లో మనిషి పుర్రె, ఎముకలు వచ్చిన ఘటన చెన్నైలోని ప్యారిస్‌లో కలకలం రేపింది. పోలీసులు వెల్లడించిన వివరాల ప్రకారం.. ప్యారిస్‌లోని ఓ దుకాణంలో వ్యాసర్పాడికి చెందిన శ్రుతి అనే మహిళ పని చేస్తున్నారు. ఆ దుకాణం సెక్యూరిటీ వద్దకు ఓ వ్యక్తి వచ్చి.. శ్రుతికి ఈ పార్శిల్ వచ్చిందని ఇచ్చి వెళ్లాడు. అనంతరం ఆమెకు సెక్యూరిటీ ఆ కవర్‌ను తీసుకెళ్లి ఇవ్వగా.. అది తనది కాదని.. తీసుకునేందుకు నిరాకరించింది. దీంతో దుకాణ యజమాని అందరి సమక్షంలోనే పార్శిల్ తెరిచి చూశాడు. అందులో మనిషి పుర్రె, ఎముకలు, విభూది ఉండడం చూసి.. అందరూ దిగ్భ్రాంతికి గురయ్యారు. సమాచారం అందుకున్న పోలీసులు దర్యాప్తు చేపట్టారు. శ్రుతి కుటుంబీకులకు, అదే షాపులో పని చేసే దినేశ్ కుటుంబీకులకు గొడవలు ఉన్నాయని, ఈ నేపథ్యంలోనే ఆమెను భయపెట్టేందుకు అతను అలా చేసినట్లు పోలీసులు ప్రాథమిక అంచనాకు వచ్చారు. దినేశ్, అతని అనుచరులు శ్రీనివాసన్, జోసెఫ్‌ను పోలీసులు అరెస్టు చేశారు.

# నాలుగేళ్లుగా యుద్ధం.. 4.5 లక్షలమందిపైగా సైనికులు మృతి!

మొదటిపేజీ తరువాయి
రెండో ప్రపంచ యుద్ధం తర్వాత ఐరోపాలో అత్యంత వినాశకరమైన యుద్ధం ఇదే.

**దాడుల్లో డ్రోన్లదే కీలక పాత్ర..!**
యుద్ధాల విషయంలో చరిత్రలో తొలిసారి డ్రోన్లు కీలక పాత్ర పోషిస్తున్నాయి. ఉక్రెయిన్ విద్యుత్ వ్యవస్థలే లక్ష్యంగా రష్యా రోజూ వందలాది డ్రోన్లను ప్రయోగిస్తోంది. ఎలక్ట్రానిక్ జామింగ్ నుంచి తప్పించుకునేందుకు ఫైబర్ ఆప్టిక్ డ్రోన్లను వదులుతోంది. మరోవైపు.. ఉక్రెయిన్ సైతం వీటినే నమ్ముకుంది. గతంలో 'ఆపరేషన్ స్పైడర్‌వెబ్' పేరిట ప్రత్యర్థి వైమానిక స్థావరాలపై విరుచుకుపడింది. సీ-డ్రోన్లతో అనేక రష్యన్ యుద్ధనౌకలను ముంచేసింది.
నాలుగేళ్లుగా సాగుతున్న యుద్ధానికి తెరదించే ప్రయత్నాల్లో భాగంగా అమెరికా మధ్యవర్తిత్వంలో ఇరుదేశాల ప్రతినిధులు ఇప్పటికే రెండుసార్లు సమావేశమయ్యారు. ఈ ఏడాది జూన్‌లోగా యుద్ధం ముగింపుపై ఓ ఒప్పందానికి రావాలంటూ అగ్రరాజ్యం డెడ్‌లైన్ విధించిందని ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్‌స్కీ ఇటీవల వెల్లడించారు. ఒకవేళ గడువులోగా లక్ష్యం నెరవేరకపోతే.. దాన్ని సాధించేందుకు ట్రంప్ (ఐశీఝశ్రీ‌స ఎతీబఎజూ) యంత్రాంగం ఇరుపక్షాలపై ఒత్తిడి తీసుకొచ్చే అవకాశం ఉందని చెప్పారు.

# గ్రామీణ డాక్ సేవక్‌లు అద్భుతాలు చేయగలరు: సీఎం చంద్రబాబు

మొదటిపేజీ తరువాయి
దేశంలో తపాలాశాఖకు రూ.35వేల కోట్లు ఖర్చు అవుతోంది. కానీ, ఏటా రూ.13వేల కోట్లే ఆదాయం ఉంది. రైల్వే తర్వాత ఎక్కువ మంది ఉద్యోగులు ఉన్న సంస్థ తపాలా శాఖ. తపాలాశాఖకు ఎయిరిండియా పరిస్థితి రాకూడదు. లోటును లాభంగా మార్చాలి. ఆదాయం ఎలా పెంచాలో ఆలోచించాలి. పోస్టల్ శాఖ పనితీరు మారాలి. కాలానుగుణంగా పని చేయాలి" అని పెమ్మసాని చంద్రశేఖర్ అన్నారు.

**గ్రామీణ డాక్ సేవక్‌ల సేవలు మర్చిపోలేం: జ్యోతిరాదిత్య సింధియా**
తపాలా వ్యవస్థపై గ్రామ ప్రజలకు ఇంకా విశ్వాసం ఉందని కేంద్ర మంత్రి జ్యోతిరాదిత్య సింధియా అన్నారు. గ్రామీణ డాక్ సేవక్‌ల సేవలు మరిచిపోలేమన్నారు. " గ్రామపెద్ద, డాక్ సేవక్‌ను గ్రామీణులు ఎప్పటికీ మరిచిపోలేరు. వారు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. వారికి మౌలిక సదుపాయాలు కల్పించాలని కోరా. గ్రామీణ డాక్ సేవక్‌ల పిల్లలకు కేంద్రీయ విద్యాలయాల్లో సీట్లు వచ్చేలా చూశా. తపాలాశాఖలో పార్సిల్ వ్యవస్థ మరింత బలోపేతం కావాలి. పార్సిల్, మెయిల్ నెట్‌వర్క్‌లో వేగం పెరగాలి. గ్రామీణ డాక్ సేవక్‌లకు ఈ-స్కూటర్లు ఇచ్చేలా చూస్తాం" అని జ్యోతిరాదిత్య సింధియా అన్నారు.

# శ్రీవారి ప్రతిష్ఠను దెబ్బతీసేందుకు జగన్ కుట్ర: నిమ్మల

మొదటిపేజీ తరువాయి
పాలకొల్లు: శ్రీవారి ప్రతిష్ఠను దెబ్బతీసేందుకు జగన్ కుట్ర పన్నారని మంత్రి నిమ్మల రామానాయుడు ఆక్షేపించారు. రసాయనాల మిశ్రమంతో లడ్డూలు తయారు చేశారని మండిపడ్డారు. శ్రీవారి పటాలను ప్లకార్డుల రూపంలో మండలిలో ప్రదర్శించడం దారుణమన్నారు. ప్రసాదాల్లో కుంభకోణానికి పాల్పడిన వైకాపాకి తిరుమలపై మాట్లాడే అర్హత లేదన్నారు. పశ్చిమగోదావరి జిల్లా పాలకొల్లులో రూ.4.43 కోట్ల విలువైన పనులకు నిమ్మల శంకుస్థాపన చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. ఇందాపూర్ డెయిరీకి హెరిటేజ్ కొనుగోలుదారే కానీ, సరఫరాదారు కాదన్నారు.

# పేదల ఇళ్లు కూల్చి బడా బాబులకు భూములు కట్టబెట్టే కుట్ర: హరీశ్‌రావు

మొదటిపేజీ తరువాయి
"పేదల ఇళ్లు కూల్చి బడాబాబులకు భూములు కట్టబెట్టే కుట్ర జరుగుతోంది. కేసీఆర్ మంచినీళు ఇచ్చి బతుకులను నిలబెడితే.. రేవంత్‌రెడ్డి బుల్డోజర్లు పెట్టి వారి జీవితాలను కూలగొడుతున్నారు. డీపీఆర్ లేదు.. ఎఫ్‌టీఎల్ తేలలేదు.. అనుమతులు లేవు. ఏ చట్టం ప్రకారం ఇళ్లు ఖాళీ చేయాలని నోటీసులు ఇస్తున్నారు? మధు పార్క్ అపార్ట్‌మెంట్‌కు ఇచ్చిన నోటీసులను బేషరతుగా వెనక్కి తీసుకోవాలి. అసెంబ్లీ బడ్జెట్ సమావేశాల్లో పేదల తరఫున ప్రభుత్వాన్ని నిలదీస్తాం"అని హరీశ్‌రావు అన్నారు.

# ప్రశ్నిస్తే దాడులు చేయడమా?: కేంద్రమంత్రి బండి సంజయ్

మొదటిపేజీ తరువాయి
హైదరాబాద్: ప్రశ్నిస్తే కాంగ్రెస్ నేతలు దాడులు చేయడమేంటని కేంద్రమంత్రి బండి సంజయ్ ప్రశ్నించారు. రాష్ట్రంలో రౌడీ రాజ్యం నడుస్తోందా? అని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ మేరకు ఆయన ఓ ప్రకటన విడుదల చేశారు.
"రాష్ట్రంలో ఎమర్జెన్సీ రోజులు ప్రారంభమయ్యాయి. ఎంఐఎం, కాంగ్రెస్ కలిసి అరాచాకాలు సృష్టిస్తున్నాయి. భాజపా కార్యకర్తలారా.. వీటిని అడ్డుకునేందుకు సిద్ధంకండి. కాంగ్రెస్ రెండేళ్ల పాలనలో జరిగిన సంఘటనలను గుర్తుంచుకోండి. కాంగ్రెస్, ఎంఐఎం పార్టీలు చట్టాన్ని చేతుల్లో తీసుకోవడం దుర్మార్గం. కామారెడ్డిలో భాజపా ఎమ్మెల్యే వెంకటరమణారెడ్డి ఇంటిపై దాడి అమానుషం. అగ్నికి ఆజ్యం పోసింది కాంగ్రెస్సే. బాన్సువాడలో 70 మందిని అక్రమంగా అరెస్ట్ చేశారు. రాళ్ల దాడి స్పష్టంగా కనిపిస్తున్నా చర్యలేవీ?బాన్సువాడ వెళ్లేందుకు యత్నించిన భాజపా రాష్ట్ర అధ్యక్షుడిని అరెస్ట్ చేయడం అన్యాయం. ఎంఐఎంను కాపాడేందుకు కాంగ్రెస్ ప్రయత్నిస్తోంది" అని బండి సంజయ్ అన్నారు.

# ఐపీఎస్ అధికారి సునీల్ కుమార్ సస్పెన్షన్ పొడిగింపు

మొదటిపేజీ తరువాయి



సునీల్‌కుమార్‌పై ఇప్పటికే పలు కేసులు నమోదయ్యాయి. ప్రభుత్వ అనుమతి లేకుండా విదేశీ పర్యటనలకు వెళ్లడం, వైకాపా హయాంలో అప్పటి ఎంపీ, ప్రస్తుత డిప్యూటీ స్పీకర్ రఘురామకృష్ణరాజును వేధించిన కేసుతో పాటు అగ్రిగోల్డ్ నిధుల దుర్వినియోగం వ్యవహారంలో సునీల్‌కుమార్‌పై ఆరోపణలు ఉన్నాయి. ఈ నేపథ్యంలో గతంలో ప్రభుత్వం ఆయన్ను సస్పెండ్ చేసిన విషయం తెలిసిందే.

# విశ్వబ్రాహ్మణ ప్రాథమిక సంఘాల అభివృద్ధికి చర్యలు తీసుకోవాలి

**●ఎంఎల్ఏ చింతకుంట విజయరమణ రావుకు విజ్ఞప్తి**

ఎల్కతుర్తి ఫిబ్రవరి 22 (జనసముద్రం)

తెలంగాణ రాష్ట్రంలోని విశ్వబ్రాహ్మణ ప్రాథమిక సహకార సంఘాల అభివృద్ధి, సంక్షేమం కోసం తక్షణ చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరుతూ పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయరమణ రావుకు తెలంగాణ రాష్ట్ర విశ్వబ్రాహ్మణ ప్రాథమిక సంఘాల అభివృద్ధి సంక్షేమ సమాఖ్య ప్రతినిధులు విజ్ఞప్తి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా సమాఖ్య రాష్ట్ర అధ్యక్షులు తొవిటి సదానందచారి మాట్లాడుతూ గత రెండు సంవత్సరాలుగా విశ్వబ్రాహ్మణ ప్రాథమిక సహకార సంఘాలను 11 నుండి 15 మంది సభ్యులతో ఆన్‌లైన్‌లో సొసైటీ రిజిస్ట్రేషన్ చేయడం సాధ్యపడడం లేదని తెలిపారు. వెంటనే ఈ సమస్యను పరిష్కరించాలని కోరారు. అలాగే 2019లో గత ప్రభుత్వం సబ్సిడీ కోసం ఆన్‌లైన్ దరఖాస్తులు స్వీకరించినప్పటికీ ఇప్పటివరకు ఒక్క రూపాయి బడ్జెట్ కేటాయించలేదని ఆవేదన వ్యక్తం చేశారు. 2023



అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా ప్రకటించిన అభయ హస్తం మెనిఫెస్టోలో బీసీ కార్పొరేషన్లు, ఫెడరేషన్ల క్రింద నమోదైన ప్రతి కో-ఆపరేటివ్ సొసైటీకి ఎన్నికల నిర్వహణతో పాటు రూ.10 లక్షల ఆర్థిక సహాయం అందిస్తామని హామీ ఇచ్చినందున ఆ ప్రకటనను అమలు చేయాలని డిమాండ్ చేశారు. 2025-26 ఆర్థిక సంవత్సర బడ్జెట్‌లో విశ్వబ్రాహ్మణ ప్రాథమిక కో-ఆపరేటివ్ సొసైటీలకు రూ.1000 కోట్ల నిధులు కేటాయించి ప్రతి సంఘానికి రూ.20 లక్షల సబ్సిడీ ఇవ్వాలని కోరారు. బీసీ సంక్షేమంలో భాగంగా సీసీజీని పునరుద్ధరించి ఆన్‌లైన్ దరఖాస్తులు స్వీకరించాలన్నారు.

అదేవిధంగా, విశ్వబ్రాహ్మణ మహిళా సహకార సంఘాలకు డ్వాక్రా, శ్రీనిధి మహిళా సంఘాల మాదిరిగా బ్యాంకుల ద్వారా తక్కువ వడ్డీ రుణాలు అందించేలా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. జీవో నెం.9 (బీసీడబ్ల్యూ-బి డిపార్ట్మెంట్, 27-05-2016) ప్రకారం జిల్లా కలెక్టర్లను చైర్మన్‌లుగా నియమించి సంక్షేమ కమిటీలను ఏర్పాటు చేసి, ప్రతి మూడు నెలలకు ఒకసారి సమావేశాలు నిర్వహిస్తూ సమస్యలను ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లే విధంగా చర్యలు చేపట్టాలనికోరారు. ఈకార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మాటూరి విద్యాసాగర్, రాష్ట్ర అడిషనల్ ప్రధాన కార్యదర్శి డా. రామగిరి లింగయ్య, రాష్ట్ర కోశాధికారి కాసుల కిరణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# ఎల్కతుర్తి శివారు సూరారం వద్ద రోడ్ డైవర్షన్ సూచికలు లేక వాహనదారులకు తీవ్ర ఇబ్బందులు

**●సంబంధిత అధికారుల స్పందన కరువైంది**

ఎల్కతుర్తి, ఫిబ్రవరి 22 (జనసముద్రం)

హనుమకొండ జిల్లా ఎల్కతుర్తి శివారు సూరారం ప్రాంతంలో నాలుగు లైన్ల రహదారి విస్తరణ పనులు కొనసాగుతున్న నేపథ్యంలో ఏర్పాటు చేసిన తాత్కాలిక డైవర్షన్ వద్ద సరైన సూచికలు లేక వాహనదారులు తీవ్ర ఇబ్బందులుఎదుర్కొంటున్నారు. సూరారం పెట్రోల్ బంకు సమీపంలో నిర్మాణ పనులు వేగంగా సాగుతున్నప్పటికీ, రహదారి మళ్లింపు గురించి స్పష్టమైన మార్గదర్శక బోర్డులు లేకపోవడం సమస్యలకు దారితీస్తోంది. డైవర్షన్ బోర్డులు, దిశా సూచికలు, హెచ్చరిక ఫలకాలు సరైన ప్రదేశాల్లో లేకపోవడంతో పలువురు వాహనదారులు రాంగ్ రూట్‌లోకి వెళ్లి కిలోమీటర్ల దూరం ప్రయాణించి తిరిగి వెనక్కి రావాల్సి వస్తోంది. దీనివల్ల సమయం,





ఇంధనం వృథా కావడమే కాకుండా ప్రమాదాల భయం కూడా నెలకొంది. ముఖ్యంగా ఇతర ప్రాంతాల నుండి వచ్చే ప్రయాణికులు మార్గం తెలియక మరింత అయోమయానికి గురవుతున్నారు. ప్రత్యేకించి రాత్రి సమయంలో పరిస్థితి మరింత క్లిష్టంగా మారుతోంది. డైవర్షన్ వద్ద తగిన లైటింగ్ సదుపాయం లేకపోవడంతో పాటు రిఫ్లెక్టర్ స్టిక్కర్లు, రోడ్ మార్కింగ్స్ లేకపోవడం వలన వాహనదారులు ప్రమాదాలకు గురయ్యే అవకాశం ఉంది. భారీ వాహనాలు, బస్సులు మళ్లింపు మార్గంలో ఇబ్బందిగా తిరగాల్సి వస్తోందని స్థానికులు చెబుతున్నారు. స్థానిక ప్రజలు, వాహనదారులు తక్షణమే స్పష్టమైన డైవర్షన్ బోర్డులు, ప్రతిఫలించే (రిఫ్లెక్టర్) సూచికలు, హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేయాలని, రాత్రి వేళల్లో తగినంత లైటింగ్ కల్పించాలని సంబంధిత అధికారులను కోరుతున్నారు. ఇప్పటికే పలుమార్లు అధికారులకు విజ్ఞప్తి చేసినప్పటికీ స్పందన లేకపోవడంతో అసంతృప్తి వ్యక్తమవుతోంది. అధికారులు వెంటనే స్పందించి అవసరమైన భద్రతా చర్యలు చేపడితే వాహనదారుల ఇబ్బందులు తగ్గి ప్రమాదాలను నివారించే అవకాశం ఉందని ప్రజలు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.

# మున్నూరు కాపు సంఘం ఆధ్వర్యంలో మున్సిపల్ చైర్ పర్సన్ వైస్ చైర్మన్ కౌన్సిలర్లకు సన్మానం

జనసముద్రం న్యూస్.

అశ్వారావుపేట మున్నూరు కాపు సంఘం ఆధ్వర్యంలో ఆ సంఘం మండల అధ్యక్షులు కురిశెట్టి నాగబాబు అధ్యక్షతన మున్సిపాలిటీకి నూతనంగా ఎన్నికైన చైర్ పర్సన్ జూపల్లి శశికళ వైస్ చైర్మన్ జూపల్లి రమేష్ బాబు తో పాటు మున్నూరు కాపు సంఘానికి చెందిన ప్రజాప్రతినిధులు దండాబత్తుల ఆదిలక్ష్మి కట్టా సింధుజ కొట్టే నాగసునీత అట్టం రమ్య (పోకల) చిన్నంశెట్టి శ్రీను , తిరుమలశెట్టి వెంకన్నబాబు వీరిని శ్రీ సత్య సాయిబాబా కళ్యాణ మండపం నందు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే జారె ఆదినారాయణలి హాజరై కాపుసంఘ నాయకులతో కలిసి సన్మాన



కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మున్నూరు కాపు సంఘం ప్రజా సేవలో ముందుండాలని కోరారు. కాపుసంఘం ఆధ్వర్యంలో ఎన్నికైన ప్రజాప్రతినిధులను సత్కరించడం అభినందనీయం అని తెలిపారు. మున్నూరు కాపు సంఘం ఆధ్వర్యంలో సేవా కార్యక్రమాలు నిర్వహించాలని పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు తుమ్మా రాంబాబు గారు జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ పసుపులేటి వీరబాబు గారు మున్సిపల్ చైర్ పర్సన్ జూపల్లి శశికళ. వైస్ చైర్మన్ జూపల్లి రమేష్ .మాజీ సొసైటీ చైర్మన్ చిన్నంశెట్టి సత్యనారాయణ. సుంకవల్లి వీరభద్రరావు. నారాయణపురం వైస్ ప్రెసిడెంట్ ఆకులు శ్రీను. జూపల్లి ప్రమోద్. పసుపులేటి రామస్వామి. వాస ఏసుబాబు. పాశం రామారావు. తాడేపల్లి రవి. సత్యం రామకృష్ణ మున్సిపల్ కౌన్సిలర్లు తదితరులు పాల్గొన్నారు.

# వీరనారాయణపురం గ్రామానికి గర్వకారణంగా నిలిచిన ఎఆర్ కానిస్టేబుల్ గడ్డం హరీష్

**●ఘనంగా సన్మానించిన గ్రామ సర్పంచ్ పుల్లూరి శ్రీధర్ రావు**

ఎల్కతుర్తి ఫిబ్రవరి 22 (జనసముద్రం)

ఎల్కతుర్తి మండలం వీరనారాయణపురం గ్రామానికి చెందిన ఎఆర్ కానిస్టేబుల్ గడ్డం హరీష్ ఇటీవల నిర్వహించిన తెలంగాణ రాష్ట్ర 4వ స్థాయి పోలీస్ స్పోర్ట్స్ మీట్‌లో బాక్సింగ్ విభాగంలో రజత పతకం సాధించి గ్రామానికి గర్వకారణంగా నిలిచారు. రాష్ట్ర స్థాయిలో ప్రతిభ చాటుతూ రజత పతకం గెలుచుకోవడం గ్రామ ప్రజల్లో ఆనందాన్ని నింపింది. ఈ సందర్భంగా గ్రామ యువతతో కలిసి హరీష్‌ను ఘనంగా సన్మానించారు. కార్యక్రమానికి హాజరైన గ్రామ సర్పంచ్ పుల్లూరి శ్రీధర్ రావు



మాట్లాడుతూ, మా గ్రామం నుంచి ఇలాంటి ప్రతిభావంతులు రాష్ట్ర స్థాయిలో మెరిసి పేరు తెచ్చుకోవడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. హరీష్ భవిష్యత్తులో ఇంకా ఎన్నో విజయాలు సాధించాలని మనస్ఫూర్తిగా ఆకాంక్షించారు. గ్రామ అభివృద్ధితో పాటు యువత క్రీడల్లో ముందుకు



రావాలని ప్రోత్సహిస్తున్నామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, యువకులు మరియు గ్రామస్తులు పాల్గొని హరీష్‌కు అభినందనలు తెలిపారు.

# రంగా రూపను సత్కరించిన ఆర్యవైశ్య సంఘాలు.

జనసముద్రం న్యూస్ ప్రతినిధి మధిర ఫిబ్రవరి 22,

మధిర శ్రీ వాసవి ఆర్యవైశ్య కళ్యాణ మండపంలో ఆదివారం నాడు 21 వార్డ్ కౌన్సిలర్ రంగ రూప శ్రీనివాస్ గారిని శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి దేవాలయం కమిటీ, శ్రీ వాసవి ఆర్యవైశ్య కళ్యాణ మండపం కమిటీ, మధిర పట్టణ, మండల ఆర్య సంఘములు, గ్రేటర్ వాసవి క్లబ్, వనిత వాసవి క్లబ్ ఆధ్వర్యంలో ఘనంగా సత్కరించడం జరిగింది. ప్రజాసేవలో అంకితభావంతో ముందుకు సాగుతున్న ఆమెకు ఆర్యవైశ్య సంఘాల ప్రతినిధులు శాలువా కప్పి, పుష్పగుచ్చాలతో అభినందనలు తెలిపారు. ఈ



సందర్భంగా రంగా రూప శ్రీనివాస్ గారు మాట్లాడుతూ 21 వార్డు అభివృద్ధి,మౌలిక సదుపాయాల కల్పన, ప్రజల సమస్యల పరిష్కారంలో ముందుంటానన్నారు. సమాజానికి సేవ చేయడం తన బాధ్యతగా భావిస్తున్నానని అన్నారు. ప్రజా సమస్యలపై రంగా రూప శ్రీనివాస్ గారు చూపుతున్న చొరవ ప్రశంసనీయం అని నాయకులు పేర్కొన్నారు. ఆర్యవైశ్య సంఘాల ఆధ్వర్యంలో జరిగిన సన్మాన కార్యక్రమం ఉత్సాహభరితంగా సాగి,వార్డు ప్రజల్లో నూతన ఉత్సాహాన్ని నింపింది.

# ప్రధాన రహదారికి వెంటనే మరమ్మతులు చేపట్టాలి : ఆర్. మధుసూదన్ రెడ్డి.

మణుగూరు, జన సముద్రం న్యూస్ , ఫిబ్రవరి 22.

మణుగూరు నుండి బయ్యారం క్రాస్ రోడ్ వరకు తక్షణమే రోడ్డు మరమ్మత్తులు చేసి, లైటింగ్ ఏర్పాటు చేసి, రోడ్డు ప్రమాదాలను, దుమ్ము, ధూళిని నివారించాలని, ప్రజల ప్రాణాలను, ఆరోగ్యాలను కాపాడాలని, మరియు సాంబాయిగూడెం గ్రామంలోని విద్యుత్తు తదితర స్థానిక సమస్యలు పరిష్కరించాలని కోరుతూ ఆదివారం స్థానిక శాసనసభ్యులు పాయం. వెంకటేశ్వర్లు కి సిపిఐ (ఎంఎల్) మాస్ లైన్ (ప్రజాపందా) మణుగూరు డివిజన్ కార్యదర్శి ఆర్. మధుసూదన్ రెడ్డి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మణుగూరు నుండి బయ్యారం క్రాస్ రోడ్ వరకు రహదారిలో బొగ్గు టిప్పర్లు, ఇసుక లారీలు, ఇతర వాహనాలు విపరీతంగా రాకపోకలు సాగించడం వలన రోడ్డు మొత్తం గుంతల మయంగా తయారైందని, దీంతో ఈ రహదారిలో అనేక ప్రమాదాలు జరిగి, అనేకమంది ప్రాణాలు కోల్పోతున్నారని, గాయాల పాలవుతున్నారని, ప్రధాన రహదారికి బీటీ వేసి ప్యాచ్ వర్క్ చేయవలసి ఉండగా, రోడ్డు వెంబడి దుబ్బ, యాష్ ,కంకర పోయడం వలన వాహనాల రాకపోకల సందర్భంగా విపరీతమైన దుమ్ము లేస్తూ, ఆ ప్రాంతం గుండా ప్రయాణించలేని దుస్థితి




ఏర్పడిందన్నారు. ఈ విషయాన్ని స్థానిక శాసనసభ్యులు పాయం. వెంకటేశ్వర్లు దృష్టికి తీసుకెళ్లగా వెంటనే స్పందించి, ఆర్ అండ్ బి అధికారులకు ఫోన్ చేసి రోడ్డు మరమ్మత్తులు వెంటనే ప్రారంభించాలని ఆదేశాలు ఇవ్వడం జరిగిందన్నారు. అదేవిధంగా సాంబాయిగూడెం గ్రామంలోని విద్యుత్తు, తదితర స్థానిక సమస్యలను వారి దృష్టికి తీసుకెళ్లగా పరిష్కరిస్తానని హామీ ఇవ్వడం జరిగిందన్నారు. వినతి పత్రం అందించిన వెంటనే ప్రజా సమస్యలపై స్పందించిన ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లుకు ఆర్ మధుసూదన్ రెడ్డి కృతజ్ఞతలు తెలిపారు.

# చిన్నారి యాత్విక వేడుకలో పాల్గొన్న ఎమ్మెల్యే పాయం.

పినపాక, జన సముద్రం న్యూస్ , పినపాక నియోజకవర్గ ప్రతినిధి, ఫిబ్రవరి 22.

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, పినపాక మండలం, పోతిరెడ్డిపల్లి గ్రామంలోని వాగబోయిన చందర్ రావు మనవరాలు, మండారి వెంకటేశ్వర్లు -- శ్రావణి దంపతుల కుమార్తె చిన్నారి యాత్విక చెవులు కుట్టు వేడుకలో ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు పాల్గొనడం జరిగింది. ఈ సందర్భంగా చిన్నారి యాత్వికకు ఆశీస్సులు అందించి, కుటుంబ సభ్యులకు శుభాకాంక్షలు తెలిపారు. ఇలాంటి సాంప్రదాయ వేడుకలు కుటుంబ బంధాలను బలపరుస్తాయని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు గోడిశాల రామనాథం,ఉప్పక సర్పంచ్ మట్ట బాబురావు, ఉప సర్పంచ్ రామ్మోహన్ ,



జానంపేట ఉపసర్పంచ్ దాట్ల రాజేష్ , గంగిరెడ్డి వెంకటరెడ్డి , రంగిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి , లక్ష్మారెడ్డి , గుట్టయ్య , పేరం వెంకటేష్ రావు, ఉప సర్పంచ్ కోడమ్ రామ్మోహన్ రావు , బయ్యారం సర్పంచ్ సందీప్ రెడ్డి , వెంకట్రావుపేట సర్పంచ్ సుతారి సింధుజ , ఉపసర్పంచ్ మాటూరు రవీందర్ , అచ్చ నవీన్ , స్థానిక నాయకులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.

# చింతలపల్లి గ్రామ కిరాణా షాపులో ఎంఆర్పీ కంటే ఎక్కువ ధరలకు అమ్మకాలు

ఎల్కతుర్తి, ఫిబ్రవరి 22 (జనసముద్రం)

హనుమకొండ జిల్లా ఎల్కతుర్తి మండలంలోని చింతలపల్లి గ్రామం ప్రారంభంలో ఉన్న ఒక కిరాణా దుకాణం లైసెన్స్ లేకుండా నిర్వహించబడుతూ, వినియోగదారుల నుంచి ఎంఆర్పీ ధరల కంటే అధికంగా డబ్బులు వసూలు చేస్తున్నట్లు గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. గ్రామానికి చెందిన అడ్డూరి అనిల్ తన పిల్లలను కిరాణా సరుకుల కోసం దుకాణానికి పంపగా, గోల్డ్ డ్రాప్ ఆయిల్‌పై ఎంఆర్పీ ధర కంటే రూ.5 అధికంగా వసూలు చేసినట్లు తెలిపారు. అదేవిధంగా అడ్వాన్స్ నిర్మల్ సబ్బు ప్యాకెట్‌పై రూ.2 అదనంగా తీసుకున్నట్లు వెల్లడించారు. ఈ విషయంపై గ్రామస్తులు ఆందోళన వ్యక్తం చేస్తూ, సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి, లైసెన్స్ లేకుండా దుకాణం నిర్వహణపై మరియు ఎంఆర్పీ ధరల కంటే ఎక్కువగా వసూలు చేస్తున్న అంశంపై తగిన



చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

వినియోగదారుల హక్కులను ఉల్లంఘించే విధంగా జరుగుతున్న ఈ చర్యలపై కన్స్యూమర్ ప్రొటెక్షన్ శాఖ అధికారులు విచారణ చేపట్టి, బాధ్యులపై చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు విజ్ఞప్తి చేస్తున్నారు.

# ఆలమరణం పేదింటి కుటుంబంలో విషాదం

జనసముద్రం న్యూస్ ఫిబ్రవరి 22 రాజన్న సిరిసిల్ల జిల్లా రూరల్ రిపోర్టర్ రెడ్డిమల్ల నర్సయ్య







రాకూడదుపసిప్రాయంలోనే జీతం ఉండి కడుపు మాడ్చుకొని బ్రతికి లేబర్ గా డ్రైవర్ గా కష్టపడి నిదురలేని రాత్రులు గడిపారుతనంతట తాను ఆత్మగౌరం తో ఎదిగి పెళ్లిచేసుకొని నలుగురు కూతుళ్లకు జన్మనిచ్చారు కూతుళ్లనే కొడుకులుగా పెంచి ఉన్నత చదువులు చదివించారువారు ఒక పూట తిన్న తినకున్న వారి ముఖంలో చిరునవ్వులతో బాధ తెలియకుండా బ్రతికారువారి బిడ్డలను అల్లారుముద్దుగా పెంచిన బాబన్న మరణించి నెల రోజులు గడచిపోక ముందేతన భర్త జ్ఞాపకాలతో అను నిత్యం తపిస్తూ శోకసంద్రంలో మునిగిన బుజక్క వారి పిల్లలను చూసుకుంటూ భర్తను తలచుకుంటూ

భర్త మరణం తట్టుకోలేక భార్య బుజ్జవ్వ లో బిపి తో జీవి విడిచిన వైనం శోకసముద్రంలో కుటుంబ సభ్యులు

నెల రోజుల క్రితం భర్త నేడు భార్య మృతిదిక్కుతోచని స్థితిలో 4 గురు కూతుర్లుఏ ఒక్క కుటుంబానికి ఇలాంటి పరిస్థితి కన్నీటి పర్యంతమవుతూ గుండె బరువెక్కి సమయానికి తిని తినక గుండె నిండా బాధతో లో బిపి తో శనివారం రోజు ప్రాణాలు విడిచిందిమీయొక్క ప్రేమ ఎల్లలు లేనిదిమీ మరణం కుటుంబంలో గ్రామంలో తీరని విషాదం నింపింది.

# శ్రీ కళ్యాణ వెంకటేశ్వర స్వామి మండపం నందు జీ.వీ.ర్ ఉచిత బలిజ వదు, వరుల పరిచయ వేదిక

**●నవ్యాంధ్ర బలిజ సంఘం ఆధ్వర్యంలో కార్యక్రమం**

**లక్కిరెడ్డిపల్లి జనసముద్రం న్యూస్ ఫిబ్రవరి 22**

లక్కిరెడ్డిపల్లి మండలం శ్రీ కళ్యాణ వెంకటేశ్వర స్వామి కళ్యాణ మండపం నందుఆదివారం 11 గంటల నుండి 4గంటలవరకు నవ్యాంధ్ర బలిజ సంఘం సభ్యుల ఆధ్వర్యంలో జివిఆర్ ఉచిత బలిజ వదు,వరుల పరిచయ కార్యక్రమంన్ని నిర్వహించారు జీవి రమణ రిటైర్డ్ ఏ ఈ సంస్థ వ్యవస్థాపకులు కులానికి సేవ చేయాలనే ఉద్దేశంతో జి.వి.ఆర్ ఉచిత బలిజ వివాహ పరిచయ వేదికను ఆరు సంవత్సరాల నుంచి నిర్వహిస్తున్నట్లు ఆయన తెలియజేశారు ఇప్పటివరకు 46 ప్రదేశాలలో ఉచిత వివాహ పరిచయ వేదికలను ఏర్పాటు చేసినట్లు ఆయన తెలిపారు జివి రమణ మాట్లాడుతూ బాగా చదువుకున్నటువంటి వ్యక్తులకు, ఉద్యోగాలు చేస్తున్నటువంటి వారికి ఎలాగూ త్వరగా పెళ్లి అవుతుంటాయని తక్కువగా చదువుకుని ఉద్యోగాలు



చేయకుండా కుల వృత్తుల్లో ఉన్నటువంటి వాళ్ళకు వాహనాల డ్రైవర్లకు కిరాణా షాప్ వారికి , ఇతర వృత్తులు చేసుకుంటూ బతికేటటువంటి వారికి వ్యవసాయం చేసేటటువంటి వారికి పెళ్లి వయసు దాటి చాలా ప్రదేశాలలో అలాగే ఉంటున్న వారిని నేను చూస్తున్నానని అటువంటి వారికి ఉచితంగా సేవ చేసి పెళ్లిళ్లు అవటానికి ఈ వేదిక ఉపయోగపడుతుందని తెలియజేశారు ఇప్పటివరకు మేము నిర్వహిస్తున్నటువంటి గ్రూపులో మూడు వేల మందికి పైన ఉన్నారని మీ బయోడేటాను పూరించి మాకు సమర్పించినట్లయితే మీకు నచ్చిన వ్యక్తులతో మీరు మాట్లాడుకునే వీలు ఉంటుందని తెలియజేశాడు లక్కిరెడ్డిపల్లి లో ఈ కార్యక్రమం జయప్రదం చేసినందుకు అలాగే సహకరించిన నవ్యాంధ్ర బలిజ సంఘం నాయకులు వెంకటేశ్వర్లు,



కెవిఎస్ ప్రసాద్, కావాలి ఆంజనేయులు, గోవిందు శ్రీకాంత్, పకీరయ్య, చెన్నూరు వెంకటసుబ్బయ్య, చక్రాలు అన్నయ్య, పత్తి కృష్ణయ్య ఫర్టిలైజర్ భాస్కర్, యనమల విశ్వనాథ్,వరుణ్, గంటా వెంకటకృష్ణ, ధనుంజయ, శంకర్ యంగయ్య, కొండయ్య, రామకృష్ణ అందరికీ పేరుపేరునా ధన్యవాదాలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో సుదూర ప్రాంతాల నుంచి వచ్చినటువంటి వధూవరులకు తల్లిదండ్రులందరికీ మధ్యాహ్నం భోజనాన్ని కె.వి ప్రసాద్ శ్రీ కళ్యాణ వెంకటేశ్వర స్వామి దేవాలయ ధర్మకర్త సమకూర్చారు 56 మంది వధూవరులు బయోడేటాను సమర్పించినట్లు నిర్వాహకులు తెలిపారు

# సిఓఇ ప్రతిభా కళాశాలలో ఘనంగా ఫేర్వెల్ డే వేడుకలు





**●ఉన్నత చదువులతో ఐఏఎస్ ఐపీఎస్ లు కావాలి**

**●సిఓఇ ఫేర్వెల్ డే వేడుకలలో**

**●సిఐ సదన్ కుమార్**

**కరీంనగర్(జనసముద్రం న్యూస్):**
అలుగునూర్ సాంఘిక సంక్షేమ గురుకుల ప్రతిభా కళాశాలలో ఫేర్వెల్ పార్టీ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జోనల్ అధికారి ప్రత్యూష గారు మరియు ప్రత్యేక అతిధిగా సిఐ సదన్ కుమార్ గారు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సిఐ సదన్ కుమార్ గారు మాట్లాడుతూ.. విద్యార్థులు చక్కగా చదువుకోవాలని టెక్నాలజీని సరిగ్గా ఉపయోగించుకోవాలని మొబైల్స్ కు దూరంగా ఉండాలని, ఉన్నత చదువులతో ఐఏఎస్ ఐపీఎస్ లు కావాలని సూచించారు. కరీంనగర్ సీఓఈ లో చదివినటువంటి విద్యార్థిని విద్యార్థులు ఇప్పటికే ఆఫీసర్లుగా ఉన్నత ఉద్యోగంలో స్థిరపడ్డారని అన్నారు. పదవ తరగతి విద్యార్థులు మరియు ఇంటర్మీడియట్ చదివే విద్యార్థులు రాబోవు వార్షిక పరీక్షలలో టెన్షన్ పడకుండా సమయాన్ని సద్వినియోగం చేసుకోవాలని పరీక్షలు బాగా రాయాలని సూచించారు. జెఈఈ మెయిన్స్ లో మంచి స్కోర్ తెచ్చుకున్న విద్యార్థినిలను సన్మానించినారు. విద్యార్థులు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలను తిలకించి వారిని అభినందించారు. జోనల్ అధికారి ప్రత్యూష గారు మాట్లాడుతూ.. ఆడపిల్లల చదువుతో ప్రతి ఒక్క కుటుంబం ఉన్నత విద్యావంతుల కుటుంబంగాను, సమాజంలో ఉన్నతంగాను స్థిరపడతారని విద్యార్థులకు తెలిపారు. ఫేర్వెల్ డే సెలబ్రేషన్ లో భాగంగా విద్యార్థినిలు ఆటపాటలతో అలరించారు, వీరితో పాటు ఉపాధ్యాయ అధ్యాపక బృందం ఉత్సగంగా పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేసారు.

# పి ఆర్ సి ని వెంటనే ప్రకటించాలి : ఆపస్ జిల్లా అధ్యక్షులు నరసింహులు

**రాయచోటి జనసముద్రం న్యూస్ ఫిబ్రవరి 22**

ఈరోజు ఉదయం 10 గంటలకు రాయచోటి వైష్ణవి స్టడీ సెంటర్ నందు అపుస్ కార్య నిర్వాహక వర్గ సమావేశాన్ని ఆపస్ అన్నమయ్య జిల్లా అధ్యక్షులు నరసింహులు అధ్యక్షతన అపుస్ కార్యకర్తల సమావేశం జరిగినది. ఈ సమావేశంలో రాష్ట్ర కార్యదర్శి వెంకట్రామిరెడ్డి మాట్లాడుతూ ఉపాధ్యాయుల సమస్యలనుఅపుస్ సంఘం సాధిస్తుందని రానున్న కాలంలోఅపుస్ మాతృ సంస్థ అయిన అబ్రమ్స్ సెంట్రల్ గవర్నమెంట్ అమెండ్మెంట్ ద్వారాటెట్ ఉపాధ్యాయుల ముఖ్యమైన సమస్య పరిష్కారం అవుతుందని ఉద్ఘాటించారు.అపుస్ అన్నమయ్య అధ్యక్షులు నరసింహులు గారు మాట్లాడుతూ ఉద్యోగ ఉపాధ్యాయులకుపి ర్ సి కమిషన్ త్వరగా వేసి ఉపాధ్యాయులకు 30% ఐ ర్ డి అఏ త్వరగా ఇవ్వవలసినది గా. కోరుచున్నాము. అన్నమయ్య



జిల్లా ప్రధాన కార్యదర్శి రమణ రెడ్డిగారు మాట్లాడుతూ ఉద్యోగ ఉపాధ్యాయులకు ఇవ్వవలసిన ఏపీజేఎల్ఐసి బకాయిలను చెల్లించాలని ప్రభుత్వాన్ని కోరారు. . జిల్లా సహాధ్యక్షులు సుధాకర్ గారు &G. నాగేంద్రబాబు మాట్లాడుతూ మండల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు ముఖ్య నాయకులు మండలంలో ఉపాధ్యాయుల సమస్యల తొలగించే పనిచేయడం ద్వారా అధిక సంఖ్యలో అపుస్ యూనియన్ లోనికి ఉపాధ్యాయులను చేర్చుకోవడం సులభమని తద్వారా మన సంఘం బలోపేతం అవుతుందని ఉద్ఘాటించారు.రాష్ట్ర కార్యవర్గ సభ్యులుడ జిల్లా గౌరవ అధ్యక్షులు పరుశురాం నాగేశ్వరరావు మధుమతి



గార్లు మాట్లాడుతూ ఉద్యోగం ఉపాధ్యాయులకు రావలసిన2022 నుండిఏ ఈ ల్ స్ పెండింగ్లో ఉన్నాయని వాటిని తచ్చణం పరిష్కరించాలని ప్రభుత్వానికి డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఆపస్ జిల్లా సి పి స్ కన్వీనర్ గా వి రమేష్ ను అపుస్ లో చేరిన సందర్భంగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారుసమావేశంలో జిల్లా కార్యదర్శి బాలాజీ, ఆర్థి కార్యదర్శి శివ శంకర్ రామ్మోహన్ నాగరాజు నాయక నాగేంద్రబాబు శ్రీనివాసులు, మనోహర్, రామ్మోహన్,ఆంజనేయులు కృష్ణయ్య,మల్లికార్జున తదితరులు హాజరయ్యారు

# శ్రీ బాలాజీ మల్టీ స్పెషాలిటీ డెంటల్ హాస్పిటల్ని ప్రారంభించిన ఆలయ చైర్మన్.



**జన సముద్రం న్యూస్ ఏలూరు జిల్లా ఫిబ్రవరి 22 ద్వారక తిరుమల.**

ద్వారకా తిరుమలో హైస్కూల్ ఎదురుగా శ్రీకృష్ణ మెడికల్ షాప్ పైన పరిసర ప్రజలకు అత్యాధునిక వైద్య సేవలు అందించేందుకు ఏర్పాటు చేసిన శ్రీ బాలాజీ మల్టీ స్పెషాలిటీ డెంటల్ హాస్పిటల్ ని



ఆదివారం ముఖ్యఅతిథిగా విచ్చేసిన ద్వారకాతిరుమల శ్రీ వెంకటేశ్వర స్వామి దేవస్థానం చైర్మన్ అనువంశిక ధర్మకర్త నివృతరావు ప్రారంభించారు. అనంతరం దేవస్థానం ఈవో డాక్టర్ మెట్టపల్లి ఫణి కుమార్ని శాలువా కప్పి సత్కరించారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం ఈవో యర్రం శెట్టి భద్రాజి,మెట్టపల్లి దుర్గారావు, ఈ ఈ భాస్కర్ రావు, మొగతడకల శ్రీనివాసరావు, గ్రామస్తులు,తదితరులు పాల్గొన్నారు.

# బాలున్ని కొట్టిన అంగన్వాడి టీచర్నువెంటనే అరెస్టు చేయాలని ఎం.ఆర్ పి ఎస్ ఎం ఎస్ పి డిమాండ్

**జనసముద్రం రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 22**

ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలో ఎం ఎస్ పి జిల్లా అధ్యక్షులు కానాపురం లక్ష్మణ్ మాదిగ మాట్లాడుతూ ఎల్లారెడ్డిపేట మండలం వెంకటాపురం గ్రామానికి చెందిన కొంపెల్లి విధ్వంసమూడు సంవత్సరాలు అనే విద్యార్థినీ అను అతన్ని వెంకటాపూర్ గ్రామానికి చెందిన అంగన్వాడీ టీచర్ సల్వాజి రాణి అకారణంగా కొట్టగా చేతులకు మరియు కన్నుపైన కన్నులు పోయే విధంగా కొట్టడం జరిగింది ఇప్పటికీపది రోజులైనాదిఎల్లారెడ్డిపేట ఎస్సై రాహుల్ రెడ్డి గారు కేసు నమోదు చేశారు కారణంగా కొట్టిన దళిత పిలగాన్ని ఎస్సీ ఎస్టీ కేసు పెట్టాలని అడిగినప్పుడుఇంకెవరు చేస్తున్నాం అని చెప్పినారు వెంకటాపూర్ గ్రామానికి చెందిన పిల్లవానితల్లి



కొంపెల్లి లక్ష్మి విజయ్ కుమార్ లుతన కుమారుడు విధ్వంసును అకారణంగా కొట్టిందని అంగన్వాడీ టీచర్ సల్వాజీరానిపై విచారణ జరిపి ఎస్సీ ఎస్టీ యాక్ట్ వర్తింపజేయాలనికోరడం జరిగింది ఎస్సై గారు వెంటనే స్పందించి విచారణలో భాగంగా అన్ని ఆధారాలాను సేకరించి ఎస్సీ ఎస్టీ కేసు నమోదు చేయడం జరిగిందిఅంత దుర్మార్గంగా చిన్నపిల్లవాణ్ణి కారణంగా కొట్టిన అంగన్వాడి టీచర్ను వెంటనే అరెస్టు చేసి జైలుకు పంపాలని డిమాండ్ చేస్తున్నాంసంఘటన ఉన్నతమైన కుటుంబాల పిల్లల మీద జరిగితే ఒక్క రోజులోనే కేసునమోదుచేసిచేసి జైలుకు పంపేవాళ్ళు కానీ ఇంత జరిగిన ఆ టీచర్ను అరెస్టు చేయకపోవడం ఏంటిఅందుకని ఎస్పీ గారిని డిఎస్పీ గారిని ఎస్సై గారిని రిక్వెస్ట్ చేస్తున్నాం వెంటనే అంగన్వాడీ టీచర్ను అరెస్టు చేసి జైలుకు పంపాలని ఎమ్మార్పీఎస్ ఎం ఎస్ పి డిమాండ్ ఖానాపురం లక్ష్మణ్ మాదిగ ఎం ఎస్ పి జిల్లా అధ్యక్షులు

# దుర్గి మండలం అడిగోప్పల శ్రీ లక్ష్మీ నిదానంపాటి అమ్మవారి సన్నిధిలో ప్రముఖులకు ప్రత్యేక పూజలు



**జన సముద్రం న్యూస్ పల్నాడు జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 22**

పల్నాడు జిల్లా, దుర్గి మండలం, అడిగోప్పల గ్రామంలోని ప్రసిద్ధ శ్రీ లక్ష్మీ నిదానంపాటి అమ్మవారి ఆలయంలో ఆదివారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా జనసేన పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి రాయపాటి అరుణ , తెలుగుదేశం పార్టీ (టీడీపీ) పల్నాడు జిల్లా పార్లమెంటరీ కోశాధికారి తిరుమల కొండ నరసింహ రావు అమ్మవారి సన్నిధాన్ని దర్శించుకున్నారు.ఆలయ అర్చకులు చేతిలో ప్రత్యేక పూజలు, అభిషేకాలు, అర్చనలు స్వీకరించారు. భక్తుల దర్శన సౌకర్యం కోసం ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. ఈ ఆధ్యాత్మిక కార్యక్రమంలో స్థానిక భక్తులు, టీడీపీ వడ్డెర సంఘ నాయకులు చల్లా పెద్దిరాజు సహకరించారు. ఈ సందర్భంగా రాయపాటి అరుణ మాట్లాడుతూ,



“అమ్మవారి అనుగ్రహంతో మా పార్టీ కార్యక్రమాలు స్థూరత్వంతో సాగుతాయి. స్థానికుల అభివృద్ధి కోసం కృషి చేస్తాము” అని తెలిపారు.టీడీపీ నాయకులు తిరుమల కొండ నరసింహ రావు కూడా అమ్మవారి కృపతో జిల్లా అభివృద్ధికి కృషి చేస్తామని పేర్కొన్నారు.

# బీచ్ వాకర్స్ ఫ్రెండ్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఘనంగా సేవా కార్యక్రమాలు

**జనసముద్రం న్యూస్,బీచ్ రోడ్డు,విశాఖపట్నం, ఫిబ్రవరి 22, 2026:**
సమాజ సేవయే పరమావధిగా భావించే బీచ్ వాకర్స్ ఫ్రెండ్స్ అసోసియేషన్ నేడు విశాఖ నగరంలో పలు సేవా కార్యక్రమాలను ఘనంగా నిర్వహించింది. ఆదివారం ఉదయం 11:30 గంటలకు డిస్ట్రిక్ట్ 101 గవర్నర్ గౌరనీయులైన శ్రీ ఆర్.ఆర్.ఎస్. మహేష్ గారి సారథ్యంలో ఈ కార్యక్రమాలు జరిగాయి.

### ప్రేమ సమాజానికి మందుల పంపిణీ:

తొలుత అసోసియేషన్ సభ్యులు డాబాగార్డెన్స్‌లోని ప్రేమ సమాజాన్ని సందర్శించారు. అక్కడ నివసిస్తున్న రోగులకు, వృద్ధులకు అవసరమైన మందులను అసోసియేషన్ కార్యదర్శి శ్రీ దండు నాగేశ్వరావు గారు తేవగా, వాటిని డిస్ట్రిక్ట్ 101 గవర్నర్ శ్రీ ఆర్.ఆర్.ఎస్. మహేష్ గారి చేతుల మీదుగా అందజేశారు. ఈ సందర్భంగా





అసోసియేషన్ అధ్యక్షులు శ్రీ బొట్టా వేణుగోపాలరావు గారు మరియు శ్రీ లక్ష్మోజీ గారు మాట్లాడుతూ, వృద్ధులకు పేదలకు అండగా నిలవడమే తమ సంస్థ ప్రధాన ఉద్దేశమని పేర్కొన్నారు.

### నిరాశ్రయులకు వస్త్రదానం:

అనంతరం, GVMC సౌజన్యంతో TSR కాంప్లెక్స్ వద్ద నిర్వహిస్తున్న నిరాశ్రయుల వసతి గృహాన్ని మధ్యాహ్నం 12.30 గంటలకు సభ్యులు సందర్శించారు. అక్కడ ఆశ్రయం పొందుతున్న పేదలకు అసోసియేషన్ సభ్యులు శ్రీ కె. సింహాచలం గారు మరియు శ్రీ జె. రామకృష్ణ గారు వస్త్రాలను పంపిణీ చేశారు.

ఈ సందర్భంగా శ్రీ ఎస్.పి.వై. నాయుడు గారు మరియు శ్రీ పి. గోవింద గారు మాట్లాడుతూ, వచ్చే మార్చి నెలలో నిరాశ్రయుల వసతి గృహంలోని వారికి అసోసియేషన్ తరపున ఒక పూట అన్నదానం ఏర్పాటు చేస్తామని ప్రకటించారు. శ్రీ వి. సత్తిరాజు గారు మరియు శ్రీ సి.హెచ్. సత్యనారాయణ మూర్తి గారు రాబోయే సేవా కార్యక్రమాల గురించి వివరిస్తూ, డిస్ట్రిక్ట్ 101 గవర్నర్ గారి ప్రోత్సాహంతో ప్రతినెలా ఇలాంటి అర్థవంతమైన కార్యక్రమాలను కొనసాగిస్తామని స్పష్టం చేశారు.

ఈ కార్యక్రమంలో అసోసియేషన్ ప్రతినిధులు, సభ్యులు మరియు పలువురు ప్రముఖులు పాల్గొన్నారు.

# బ్రిడ్జి పనులను పరిశీలించిన ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు.

**పినపాక, జన సముద్రం న్యూస్ , పినపాక నియోజకవర్గ ప్రతినిధి, ఫిబ్రవరి 22.**
ప్రజా సంక్షేమమే లక్ష్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం సంక్షేమ పథకాలను అమలు చేస్తుందని దీనిలో భాగంగా పోతిరెడ్డిపల్లి క్రింది గుంపు వాగుపై సుమారు 65 లక్షల రూపాయల వ్యయంతో నిర్మాణంలో ఉన్న బ్రిడ్జి పనులను ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు పరిశీలించారు. పనుల పురోగతిని స్వయంగా వీక్షించి, నిర్మాణ నాణ్యతపై అధికారులకు పలు సూచనలు చేశారు.ఈ బ్రిడ్జి నిర్మాణం పూర్తయితే స్థానిక గ్రామాల మధ్య రాకపోకలు సులభతరం కావడంతో పాటు వర్షాకాలంలో ప్రజలు ఎదుర్కొనే ఇబ్బందులు తొలగిపోతాయని ఆయన తెలిపారు. పనులను వేగవంతంగా పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని అధికారులను ఆదేశించారు.



# నూతన మేయర్ కొలగాని శ్రీనివాస్ కు శుభాకాంక్షలు తెలిపిన పసుల రవికుమార్

**కరీంనగర్(జనసముద్రం న్యూస్):**
కరీంనగర్ కార్పొరేషన్ నగర పాలక సంస్థ మేయర్ కొలగాని శ్రీనివాస్ ను సామాజికవేత్త కవి రచయిత ఇండియన్ ఐకాన్ అవార్డు గ్రహీత యూట్యూబ్ నటుడు దర్శకులు పసుల రవికుమార్ మేయర్ నివాసములో మర్యాదపూర్వకముగా కలిసి మేయర్ శ్రీనివాసును శాలువతో సన్మానించి సత్కరించి పుష్పగుచ్చం అందించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మేయర్ కొలగాని శ్రీనివాస్



మాట్లాడుతూ రవికుమార్ చేస్తున్న సామాజిక సేవలు కొనియాడుతూ సామాజిక సేవలు ఇలాగే కొనసాగిస్తూ ప్రజలకు ఉపయోగపడే లఘు చిత్రాలు తీయాలని అన్నారు. రవికుమార్ మాట్లాడుతూ సామాజిక సేవలు ఇలాగే కొనసాగిస్తానని అన్నారు ప్రజలకు ఉపయోగపడే లఘు చిత్రాలను తీస్తాను అని అన్నారు రవికుమార్.

# సాగర మాత విచారణ క్రైస్తవులకు విజ్ఞప్తి




●"సాగర మాత మహోత్సవాలను పురస్కరించుకొని భక్తి పూర్వక ఆహ్వానం"

**జనసముద్రం న్యూస్ పల్నాడు జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 22.**

సాగర మాత మహోత్సవాల సందర్భముగా,



అత్యంత వైభవంగా నిర్వహించబడే పతాకావిష్కరణ మరియు దివ్యబలిపూజ కార్యక్రమాలకు విశ్వాసులందరినీ ప్రేమతో ఆహ్వానిస్తున్నాము.

**కార్యక్రమ వివరాలు**

తేదీ: 22 ఫిబ్రవరి 2026 (ఆదివారం)
సమయం: ఉదయం 7:00 గంటలకు (హాజరు కావాల్సిన సమయం)

**వేడుకల సమయ పట్టిక:**

ఉదయం 7:30 గంటలకు: పతాకావిష్కరణ
అనంతరం: పవిత్ర దివ్య బలి పూజ మరియు తేరు ప్రదక్షిణ.
మధ్యాహ్నం 11:30 గంటలకు: గుడి పెద్దలతో పండుగ ఏర్పాట్లపై ప్రత్యేక సమావేశం.

**అతిథులు**

ఈ పతాకావిష్కరణ కార్యక్రమం క్రింది గురువుల సమక్షంలో ఘనంగా నిర్వహించబడుతుంది:
గురు డా॥ పామి శెట్టి బాలస్వామి



(సెక్రటరీ ఒ కరస్పాండెంట్, యూనివర్సల్ కాలేజి, డోకిపర్రు)
గురు అల్లం చిన్న శౌర్రెడ్డి
(రెక్టర్, పునీత అంతోనివారి పుణ్యక్షేత్రము, గుంటూరు)
గురు తుమ్మా కరుణాకర్ రెడ్డి
(డైరెక్టర్, కోల్పింగ్ యూత్ సెంటర్, గుంటూరు)

**ముఖ్య గమనిక:**

విచారణలోని గుడి పెద్దలు మరియు కుటుంబ సభ్యులందరూ తమ తమ పనులను త్వరగా ముగించుకుని, ఉదయం 7:00 గంటలకే దేవాలయ ప్రాంగణానికి చేరుకోవాలని కోరుచున్నాము.
మన సాగరమాత ఆశీస్సులతో ఈ ఉత్సవాలను విజయవంతం చేద్దాం.
ఇట్లు,
రెవ.ఫాదర్ పామిశెట్టి జోసెఫ్ బాలసాగర్
రెక్టర్ ఒవిచారణ గురువులు.

# ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కు పంపిణీ చేసిన ఎమ్మెల్యే.

**జన సముద్రం న్యూస్ ఏలూరు జిల్లా ఫిబ్రవరి 22 ద్వారక తిరుమల.**

ద్వారకాతిరుమల మండలం జి కొత్తపల్లి గ్రామంలో ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా మంజూరైన చెక్కును ఆదివారం గోపాలపురం ఎమ్మెల్యే మద్దిపాటి వెంకటరాజు లబ్ధిదారుడు కొత్తపల్లి అనిల్ కుమార్ కుటుంబ సభ్యులకు రూ.40,000/- చెక్కును పంపిణీ చేశారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ... కూటమి



ప్రభుత్వం నిరుపేదలను ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా ఆర్థికంగా ఆదుకుంటోందన్నారు. ఈ కార్యక్రమంలో గోపాలపురం ఏఎంసీ చైర్మన్ యుద్ధనపుడి బ్రహ్మరాజు, రాష్ట్ర కమ్మ కార్పొరేషన్ డైరెక్టర్ లంకా సత్యనారాయణ, ఏఎంసీ వైస్ చైర్మన్ పోతన ధర్మరాజు, జి కొత్తపల్లి పిఏసిఎస్ చైర్మన్ రేగంటి రాంబాబు, జనసేన మండల పార్టీ అధ్యక్షులు దాకారపు నరసింహమూర్తి, గ్రామ సర్పంచ్ కస్సే శ్రీహరి, ఎన్డీఏ కూటమి నాయకులు ,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.చెక్కులు అందజేస్తున్న ఎమ్మెల్యే మద్దిపాటి వెంకటరాజు.

# అంకమ్మ తల్లి నీ దర్శించుకున్న సమన్వయకర్త డాక్టర్ గజ్జల

**(జన సముద్రం )(నాయక్)**

( రాజుపాలెం )గ్రామంలో అంకమ్మ తల్లి తిరుణాల మహోత్సవ కార్యక్రమంలో పాల్గొని అమ్మ వారికి ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించి తీర్థ ప్రసాదము స్వీకరించిన సత్తెనపల్లి నియోజకవర్గ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త డాక్టర్ గజ్జల సుధీర్ భార్గవ రెడ్డి
ఈ కార్యక్రమంలో నాయకులు మండల కన్వీనర్



వేపూరి శ్రీనివాసరావు జడ్పిటిసి దొంతి రెడ్డి సునీత శ్రీనివాస్ రెడ్డి, బాసు లింగారెడ్డి రెడ్డిగూడెం భాష కమల భాషా , వేల్పుల వెంకటేశ్వర్లు బొత్తుల శివయ్య ఆదినారాయణ , బిట్రా రాజశేఖర్ , భక్కి సాదుల్ల నరసింహారావు , పొత్తూరి రామకృష్ణ ,వెంకటప్పయ్యా , స్వామి , షేక్ సుభాని , సైదా , యామర్తి సురేష్ , నీలం వెంకయ్య నల్లగొర్ల సురేష్ గురవయ్యా , వేపూరి శ్రీను , బత్తుల నాగరాజు గల్లా ప్రభాకర్గోదాపాటి వీర రాఘవయ్య తదితరులు పాల్గొన్నారు.

# దేవరపల్లి ఎస్సీ, బీసీ కళాశాల వసతి గృహాలను త్వరలో పక్కా భవనాలు నిర్మిస్తాం: ఎమ్మెల్యే మద్దిపాటి.

**జన సముద్రం న్యూస్ ఏలూరు జిల్లా ఫిబ్రవరి 22 ద్వారకాతిరుమల.**

ఎమ్మెల్యే మద్దిపాటి వెంకటరాజును నల్లజర్ల క్యాంపు కార్యాలయంలో దేవరపల్లి సాంఘిక సంక్షేమ ఎస్సి, బిసి కళాశాల వసతి గృహ వార్డెన్లు శనివారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. వసతి గృహాలలో ఎంతమంది విద్యార్థిని విద్యార్థులు ఉన్నారు. వారికి



ప్రభుత్వం నిర్దేశించిన మెనూ ప్రకారం విద్యార్థులకు భోజన వసతి కల్పించాలని ఆదేశించారు. ప్రస్తుతం అద్దె భవనాల్లో నడుపుతున్న ఎస్సీ, బీసీ కళాశాల వసతి గృహాలకు త్వరలో పక్కా భవనాలు నిర్మిస్తామన్నారు. కూటమి ప్రభుత్వం లో రాష్ట్ర, విద్య మానవ వనరుల శాఖ మంత్రి నారా లోకేష్ ఆధ్వర్యంలో విద్యారంగంలో సమూల మార్పులు వచ్చేయన్నారు.

# ఎంపీ శ్రీకృష్ణదేవరాయలు కుమారుడి పట్టు వస్త్రాల బహుకరణ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే జూలకంటి



**జన సముద్రం న్యూస్, మాచర్ల, ఫిబ్రవరి 22;**

పల్నాడు జిల్లా మాచర్ల నియోజకవర్గ ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి చిత్తూరు జిల్లాలోని కలిగిరికొండ శ్రీ వెంకటేశ్వర స్వామి దేవస్థాన సన్నిధిలో జరిగిన నరసరావుపేట పార్లమెంటు సభ్యులు శ్రీ లావు శ్రీకృష్ణదేవరాయలు కుమారుడి పట్టు వస్త్రాల బహుకరణ కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే తోపాటు పలువురు కూటమి పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ప్రజా సమస్యలపై చిత్తశుద్ధి ఉంటే సంఖ్యాబలంతో పనిలేదు

- ●జగన్ తీరుపై చేజర్ల వేంకటేశ్వర రెడ్డి ధ్వజం
- ●ప్రజలు ఇస్తేనే ప్రతిపక్ష హోదా వస్తుంది
- ●అడుగుకుంటే వచ్చేది కాదని వెల్లడి
- ●గత నేతల పోరాటాలను ఆదర్శంగా తీసుకోవాలి
- ●రాజ్యాంగ నిబంధనల ప్రకారం నడుచుకోవాలి



చట్టసభల్లో ప్రజా సమస్యల ప్రస్తావనకు సంఖ్యాబలంతో పనిలేదని, సమస్యలపై పోరాడే చిత్తశుద్ధి ఉంటే చాలని నెల్లూరు పార్లమెంట్ తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శి చేజర్ల వేంకటేశ్వర రెడ్డి తెలిపారు. ఆదివారం కోవూరు తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. రాజ్యాంగ నిబంధనల ప్రకారం ప్రతిపక్ష హోదా అనేది అడుగుకుంటే రాదని, ప్రజలు ఇస్తేనే వస్తుందని స్పష్టం చేశారు. సభలోని మొత్తం సభ్యులలో కనీసం 10 శాతం మంది ఉంటేనే ప్రతిపక్ష హోదా లభిస్తుందని, 175 మంది సభ్యులున్న రాష్ట్ర అసెంబ్లీలో 18 మంది సభ్యులు ఉండాలని వివరించారు. ఐదేళ్లు ముఖ్యమంత్రిగా పనిచేసిన జగన్ మోహన్ రెడ్డి కనీస పరిజ్ఞానం లేకుండా ప్రతిపక్ష హోదా ఇస్తేనే సభకు వస్తానని చెప్పడం సరికాదన్నారు.
1984లో లోక్‌సభ ఎన్నికల్లో బీజేపీకి కేవలం రెండు సీట్లు, 1991లో తమిళనాడు అసెంబ్లీ ఎన్నికల్లో డీఎంకేకు రెండు సీట్లు వచ్చినా ఆ పార్టీలు సభకు వెళ్లి పోరాడాయని గుర్తు చేశారు. గతంలో పుచ్చలపల్లి సుందరయ్య, జైపాల్ రెడ్డి, వెంకయ్య నాయుడు, చంద్ర రాజేశ్వరరావు, ఓంకార్, నర్రా రాఘవ రెడ్డి వంటి నాయకులు ప్రతిపక్ష హోదా లేకపోయినా ప్రజా సమస్యలపై అప్పటి ప్రభుత్వాలను గడగడలాడించారని తెలిపారు. 1999లో కాంగ్రెస్ పార్టీకి 26 సీట్లు మాత్రమే వచ్చినా, పీ జనార్ధన్ రెడ్డి ప్రతిపక్ష హోదా లేకున్నా శాసనసభ పక్ష నేతగా ప్రజల తరపున గళమెత్తారని పేర్కొన్నారు. 2019లో 23 సీట్లు వచ్చిన తెలుగుదేశం పార్టీని బలహీనపరిచి, చంద్రబాబు నాయుడు ప్రతిపక్ష హోదాను తొలగించాలని చూసిన జగన్, ఇప్పుడు ఏ ముఖం పెట్టుకుని హోదా అడుగుతున్నారని ప్రశ్నించారు. ఇప్పటికైనా ప్రజలు ఇచ్చిన తీర్పును గౌరవించి జగన్ అసెంబ్లీకి హాజరై ప్రజా సమస్యలపై చర్చించాలని హితవు పలికారు.

# చెన్నకేశవ కాలనీ ఐదో వార్డులో "మై టిడిపి యాప్" గురించి జరిగిన అవగాహన కార్యక్రమం



**జనసముద్రంన్యూస్, మాచర్ల, ఫిబ్రవరి 22;**

పల్నాడు జిల్లా మాచర్ల పట్టణంలోని చెన్నకేశవ కాలనీ లోని 5వ వార్డులో కూటమి ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన "మై టిడిపి యాప్" కి సంబంధించిన స్టిక్కర్స్ మరియు ఫ్లెక్సీని వార్డులో శనివారం ఏర్పాటు చేశారు. మై టిడిపి యాప్ గురించి వార్డులోని ప్రజలకు అవగాహన మరియు వివరించడం జరిగింది. యాప్ ని డౌన్లోడ్ చేసుకొని వినియోగించుకోవాలని కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో వార్డు కమిటీ సభ్యులు మరియు తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు పాల్గొనడం



జరిగిందని
చెన్నకేశవ కాలనీ 5వ వార్డు ఇంచార్జ్ ఆలేటి వాసు తెలియజేశారు.

# ప్రభుత్వాసుపత్రి లోని విశ్రాంతి గదుల మరమ్మత్తులకు జరిగిన శంకుస్థాపన

**జనసముద్రంన్యూస్, మాచర్ల, పల్నాడు జిల్లా, ఫిబ్రవరి 22;**

పల్నాడు జిల్లా మాచర్ల నియోజకవర్గం శాసనసభ్యులు జూలకంటి బ్రహ్మానందరెడ్డి కృషితో.. మాచర్ల పట్టణంలోని గవర్నమెంట్ హాస్పిటల్ లో విశ్రాంతి గదుల మరమ్మత్తు పనులకు రూ.33 లక్షలతో శనివారం శంకుస్థాపన కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో మాచర్ల మున్సిపల్ చైర్మన్ షేక్ మదార్ సాహెబ్, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వడ్డెర, సంక్షేమ కార్పొరేషన్ డైరెక్టర్ మరియు మాచర్ల పట్టణ టిడిపి అధ్యక్షులు కొమెర దుర్గారావు గవర్నమెంట్ హాస్పిటల్ మెంబర్ మరియు యూనిట్ ఇంఛార్జ్ మాచర్ల వాసు, డాక్టర్స్, హాస్పిటల్ సిబ్బంది, స్థానిక ప్రజలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా.. ఇది మంచి ప్రభుత్వం అని, ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు ఈ మరమ్మత్తు పనులు ఎంతగానో ఉపయోగపడనున్నాయని నాయకులు తెలియజేశారు.



# శ్రీ బాలాజీ మల్టీ స్పెషాలిటీ డెంటల్ హాస్పిటల్ని ప్రారంభించిన ఆలయ చైర్మన్.

**జన సముద్రం న్యూస్ ఏలూరు జిల్లా ఫిబ్రవరి 22 ద్వారక తిరుమల.**

ద్వారకా తిరుమలో హైస్కూల్ ఎదురుగా శ్రీకృష్ణ మెడికల్ షాప్ పైన పరిసర ప్రజలకు అత్యాధునిక వైద్య సేవలు అందించేందుకు ఏర్పాటు చేసిన శ్రీ బాలాజీ మల్టీ స్పెషాలిటీ డెంటల్ హాస్పిటల్ ని ఆదివారం ముఖ్యఅతిథిగా విచ్చేసిన ద్వారకాతిరుమల శ్రీ వెంకటేశ్వర స్వామి దేవస్థానం చైర్మన్ అనువంశిక ధర్మకర్త నివృతరావు ప్రారంభించారు. అనంతరం దేవస్థానం ఈవో డాక్టర్ మెట్టపల్లి ఫణి కుమార్ని శాలువా కప్పి సత్కరించారు.ఈ కార్యక్రమంలో దేవస్థానం ఈవో యర్రం శెట్టి భద్రాజి,మెట్టపల్లి దుర్గారావు, ఈ ఈ భాస్కర్ రావు, మొగతడకల శ్రీనివాసరావు, గ్రామస్తులు,తదితరులు పాల్గొన్నారు.



# పల్నాడు కంటి హాస్పిటల్ ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్య శిబిరం



**జన సముద్రం న్యూస్ పల్నాడు జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 22**

పల్నాడు జిల్లా మాచర్ల నియోజకవర్గంలోని దుర్గి మండల పరిధి లోగల అడిగోప్పల గ్రామంలో స్థానిక పాఠశాల నందు ఉచిత కంటి వైద్య శిబిరం నీ పల్నాడు కంటి హాస్పిటల్ వారు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అడిగోప్పల గ్రామ ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని వారి సమస్యలను డాక్టర్ చే కంప్యూటర్ పైన పరీక్షించుకున్నారు. కంటి మసకలు , శుక్లాలు, తలనొప్పి ఉన్నవారికి కంప్యూటర్ పై ఉచితంగా కంటి పరీక్షలు నిర్వహించారు. ఈ పరీక్షలు చేయించుకోవటం కొరకు వారి ఆధార్ కార్డును తీసుకుని వచ్చి వైద్యం చేయించుకున్నారు. ఈ కార్యక్రమంలో పల్నాడు కంటి హాస్పిటల్ డాక్టర్ శ్రీధర్ కుమార్ పాల్గొని కంటి వైద్య పరీక్షల నిమిత్తం వచ్చిన వారిని పరీక్షించారు. ఈ కార్యక్రమంలో అడిగోప్పల గ్రామ తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు మరియు కూటమి కార్యకర్తలు పాల్గొన్నారు.

# "" 25వ వార్డు ఇంచార్జి - దొడ్డా. చందు "" ఆధ్వర్యంలో


## మై టిడిపి యాప్ పై అవగాహన కార్యక్రమం

**జన సముద్రం న్యూస్ పల్నాడు జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 22.**

25వ వార్డు లో తెలుగుదేశం పార్టీ ప్రతిష్టాత్మకంగా చేపట్టిన మై టీడీపీ యాప్ స్టిక్కర్లు ప్రజల అవగాహన కోసం వార్డు లో స్టిక్కర్లు అతికించి వార్డు ప్రజలకు తెలియజేయటం జరిగింది.ఈ కార్యక్రమం లో తెలుగుదేశం పార్టీ నాయకులు దొడ్డా. వెంకటేష్, బుట్టి. మారుతీ కిరణ్, షేక్. బాషా, చిరుమామిళ్ల. శేఖర్, కొమ్ము. ప్రసాద్,జనసేన గోబ్బురి.లక్ష్మణ్ పాల్గొన్నారు.



# మళ్లీ కలిశారు... మరి హీరో ఎవరు?



సినీ ప్రయాణం ఆరంభమైన తొలి రోజుల్లో అగ్ర కథానాయకులు రజనీకాంత్ – కమల్‌హాసన్ కలిసి పదుల సంఖ్యలో సినిమాలు చేశారు. పలు భాషల్లో ఆ సినిమాలు విడుదలై విజయాల్ని అందుకున్నాయి. అగ్ర కథానాయకులు అయ్యాక వీరి కలయికలో సినిమాలు రాలేదు. ఈ ఇద్దరూ కలిసి నటించనున్న సినిమా కోసం ఎప్పట్నుంచో ఎదురు చూస్తున్నారు అభిమానులు. 47 ఏళ్ల తర్వాత మళ్లీ ఈ ఇద్దరి కలయికలో సినిమా రూపొందుతోంది. కమల్‌హాసన్ వర్సెస్ రజనీకాంత్ అనే వర్కింగ్ టైటిల్‌తో రూపొందుతున్న ఈ చిత్రానికి నెల్సన్ దిలీప్‌కుమార్ దర్శకత్వం వహిస్తున్నారు. రెడ్ జెయింట్ మూవీస్ సంస్థ నిర్మిస్తోంది. శనివారం ఈ సినిమాకు సంబంధించిన ప్రత్యేకమైన వీడియోను విడుదల చేసింది చిత్రబృందం. హీరో ఎవరు? అనే ప్రశ్నతో ముగిసే ఆ వీడియోలో కమల్‌హాసన్, రజనీకాంత్‌తోపాటు దర్శకుడు నెల్సన్, సంగీత దర్శకుడు అనిరుధ్ కనిపించారు. "భారతీయ సినిమాకి ఇవి చారిత్రక క్షణాలు. ఇద్దరు దిగ్గజ కథానాయకుల కలయికలో సినిమాని నిర్మిస్తుండడం గర్వంగా, గౌరవంగా ఉంది. ఈ సినిమాని ఎంతో బాధ్యతగా తీసుకుని రూపొందిస్తున్నాం. ప్రేక్షకులకు ఓ గొప్ప అనుభూతిని పంచుతామ"ని నిర్మాణ వర్గాలు చెప్పాయి. నెల్సన్ గతంలో రజనీకాంత్‌తో 'జైలర్' తీసి విజయాన్ని సొంతం చేసుకున్న విషయం తెలిసిందే. ప్రస్తుతం 'జైలర్ 2' చేస్తున్నారు. ఆ వెంటనే కమల్ – రజనీకాంత్ కలయికలో సినిమాని రూపొందిస్తుండడం విశేషం.


## ట్రైలర్‌తో ధురంధర్ 2 యాక్షన్ ట్రీట్?



గతేడాది బాక్సాఫీసు వద్ద వసూళ్ల మోత మోగించిన 'ధురంధర్' సీక్వెల్ ఎప్పుడెప్పుడు వస్తుందా అని ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు సినీప్రియులు. ఇప్పుడు వారందరికీ ట్రైలర్‌తో మరోసారి యాక్షన్ హంగామాని రుచి చూపించడానికి సన్నాహాలు చేస్తోందట చిత్రబృందం. బాలీవుడ్ కథానాయకుడు రణ్‌వీర్ సింగ్ ప్రధాన పాత్రలో నటిస్తున్న చిత్రమే 'ధురంధర్ 2'. ఆదిత్య ధర్ దర్శకత్వం వహిస్తున్నారు. ఈ చిత్ర ట్రైలర్‌ను మార్చి మొదటి వారంలో విడుదల చేయాలని నిర్ణయించుకున్నట్లు సమాచారం. "ధురంధర్ 2'.. ప్రతి సన్నివేశంలోనూ మొదటి భాగాన్ని మించేలా ఉంటుంది. ఇప్పుడు రాబోయే ట్రైలర్ యాక్షన్ ట్రీట్‌లా ఉంటుంది అభిమానులకు. యాక్షన్ నుంచి భావోద్వేగాల వరకూ.. ప్రతిదీ మునుపెన్నడూ చూడని విధంగా ఉంటుంద"ని రణ్‌వీర్ సన్నిహిత వర్గాలు తెలిపాయి. జియో స్టూడియోస్ నిర్మిస్తున్న ఈ సీక్వెల్ మార్చి 19న థియేటర్లలోకి రానుంది.

## బాలీవుడ్‌ని వదిలి వెళ్లాలని ఎప్పుడూ అనుకోలేదు!

హాలీవుడ్, బాలీవుడ్.. ఈ రెండు పరిశ్రమలలో పనిచేయడం తనకెంతో సంతోషమని అంటోంది అందాల తార ప్రియాంక చోప్రా. త్వరలో 'వారణాసి' చిత్రంతో తెలుగు ప్రేక్షకుల్ని అలరించడానికి ముస్తాబవుతోందీ భామ. మరోవైపు హాలీవుడ్ చిత్రాలతోనూ బిజీగానే గడుపుతోంది. ఇందులో భాగంగానే ఆమె నటించిన 'ది బ్లఫ్' ఈ నెల 25న రాబోతుంది. ఈ నేపథ్యంలోనే తాజాగా ఓ ఇంటర్వ్యూలో పాల్గొన్న ప్రియాంక హాలీవుడ్‌కి వెళ్లడం గురించి తన మనసులోని మాటల్ని బయట పెట్టింది. "నేను బాలీవుడ్‌ని వదిలి వెళ్లాలని ఎప్పుడూ అనుకోలేదు. హిందీ చిత్రాలలో పనిచేస్తున్నప్పుడు కొన్ని కారణాల వల్ల నాకు పరిమితమైన అవకాశాలు వచ్చాయనే భావన కలిగింది. ఒక నటిగా నాకు ఉత్సాహాన్నిచ్చే ప్రాజెక్టులను వెతకడంలో చాలా ఒత్తిడికి గురయ్యాను. ఇలాంటి పరిస్థితుల్లో హాలీవుడ్‌లోకి అడుగుపెట్టాను. నాకు భారతీయ సినిమాలంటే చాలా ఇష్టం. మళ్లీ ఇక్కడ 'వారణాసి' చేస్తున్నందుకు సంతోషంగా ఉంది. హాలీవుడ్, బాలీవుడ్ ఈ రెండింటిలో ఒకదాన్నే ఎంచుకోమంటే... దానికి అస్సలు ఇష్టపడను. ఈ రెండు పరిశ్రమల సంస్కృతులు ఎలా భిన్నంగా ఉంటాయో.. పని చేయడం కూడా అలాగే విభిన్నంగా ఉంటుంది. ఇలా ఒకే సమయంలో రెండు చోట్లా పనిచేయడం ఓ సరదా అనుభవం" అని చెప్పుకొచ్చింది ప్రియాంక.





## అసౌకర్యంగా అనిపించేది: మరోసారి సౌత్ ఇండస్ట్రీపై తాప్సీ కామెంట్స్

నటి తాప్సీ దక్షిణాది చిత్ర పరిశ్రమపై మరోసారి కామెంట్స్ చేశారు. తన కొత్త సినిమా 'అస్సీ' ప్రమోషన్స్‌లో భాగంగా ఓ ఇంటర్వ్యూలో మాట్లాడుతూ.. సౌత్ ఇండస్ట్రీలో తాను ఇబ్బంది పడినట్లు తెలిపారు. గ్లామర్ సన్నివేశాలు, పాటలకు సంబంధించి.. మరింత ఆకర్షణీయంగా కనిపించాలనే ఉద్దేశంతో ప్యాడెడ్ బ్రా ధరించాలని సౌత్ ఫిల్మ్‌మేకర్స్ తనపై ఒత్తిడి తెచ్చేవారని ఆరోపించారు. సినిమా సెట్స్‌లో వందలాది మంది ముందు ఇలాంటివి చెప్పడం అసౌకర్యంగా అనిపించేదన్నారు. దక్షిణాది, భోజ్‌పురి సినీ పరిశ్రమల్లో హీరోయిన్ల నాభిపై ఎక్కువగా దృష్టి పెడతారని వ్యాఖ్యానించారు. తాప్సీ కామెంట్లపై నెట్టింట చర్చ జరుగుతోంది.

ఎవరితోనూ గొడవపడలేదు..

కంగనా రనౌత్– తాప్సీకి మధ్య విభేదాలు తలెత్తాయంటూ గతంలో వార్తలొచ్చాయి. దీనిపై స్పందిస్తూ "ఇద్దరు వ్యక్తులు గొడవ పడితేనే ఫైట్ అంటుంటాం. కానీ, నేను ఎప్పుడూ ఎవరితోనూ గొడవపడలేదు. ఆమెకు వ్యతిరేకంగా ఒక్క మాట కూడా మాట్లాడలేదు. ఆమె సోదరి నన్ను 'చీప్ కాపీ' అని వ్యాఖ్యానించింది. ఒకవేళ కంగనా గొప్ప నటి అయితే.. చీప్ కాపీ అని పిలిపించుకోవడంలో నాకు ఎలాంటి ఇబ్బంది లేదు" అని తనదైన శైలిలో సమాధానమిచ్చారు. ప్రస్తుతం బాలీవుడ్‌కి పరిమితమైన తాప్సీ.. దక్షిణాది చిత్ర పరిశ్రమపై గతంలో పలుమార్లు కామెంట్లు చేసిన సంగతి తెలిసిందే. సౌత్‌లో నటించడం వల్ల తనకు తగిన గుర్తింపు రాలేదన్నారు. ఇక్కడ స్టార్ హీరోయిన్‌గా కొనసాగినప్పటికీ సంతృప్తి అనిపించిన క్యారెక్టర్స్ లభించలేదన్నారు. తెలుగు మూవీ 'ఝుమ్మంది నాదం'తో ఆమె హీరోయిన్‌గా పరిచయమయ్యారు. టాలీవుడ్‌లో ఆమె చివరి సినిమా 2022లో వచ్చిన 'మిషన్ ఇంపాజిబుల్'.



## ఒకేసారి నాలుగు చిత్రాలతో విక్రమ్

పాత్రలతో ప్రయోగాలు చేసే కథానాయకుల్లో ముందు వరుసలో ఉంటారు హీరో విక్రమ్. ఈ మధ్య కాలంలో 'తంగలాన్', 'వీర ధీర శూర్' లాంటి వైవిధ్యమైన సినిమాలతో అలరించినా.. ఏదీ బాక్సాఫీస్ వద్ద ఆశించిన ఫలితాన్ని సాధించలేకపోయింది. కానీ ఈ ఏడాది అదిరిపోయే కథలతో రావడానికి రంగం సిద్ధం చేసుకుంటున్నారాయన. తాజాగా విక్రమ్.. ఒకేసారి నాలుగు చిత్రాల్ని ప్రకటించి సినీప్రియుల్ని ఆశ్చర్యపరిచారు. ఈ ప్రాజెక్టులకు సంబంధించిన వివరాల్ని పూర్తిగా వెల్లడించనప్పటికీ.. సామాజిక మాధ్యమాల వేదికగా ఈ విషయం గురించి ఓ పోస్ట్ పెట్టారాయన. "కొన్నిసార్లు నిశ్శబ్దం కూడా ఒకలాంటి ప్రిపరేషన్ లాంటిదే. ఈ సంవత్సరం నన్ను కదిలించే కథల కోసం ఎదురుచూస్తూ గడిపాను. నేను ఎంతో ఆరాధించే దర్శకులతో విభిన్నమైన నాలుగు చిత్రాలతో రాబోతున్నాను. ఈ ప్రయాణాలను మీతో పంచుకోవడానికి వేచి ఉండలేన"ని ఆ పోస్ట్‌లో పేర్కొన్నారు. మరి ఆ 4 సినిమాల కథలు, దర్శకుల వివరాలు తెలియాలంటే కొన్ని రోజులు వేచి చూడాల్సిందే.